

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం , 18 సెప్టెంబర్ 2025

పేజీలు 17








## ఆ శాఖలో

# అంతా వారిదే పెత్తనం!

### వైసీపీ ముసుగులో ఆ అధికారులు హల్చల్

- వారికి అండగా రాజ్యాంగేతరశక్తిగా మరో వైసీపీ నాయకుడు
- కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కంకణం
- జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో తవ్వే కొద్ది బయటపడుతున్న అవినీతి బాగోతాలు

**శ్రీ సత్య సాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ... కాదు.. కాదు.... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీగా మారిపోయింది. ఆ శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారిని, మరో సీనియర్ అసిస్టెంట్ , వీరి ఆశీస్సులతో ఆ శాఖకు సబ్ కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తున్న మరో వ్యక్తి ఏకమై అనేక అక్రమాలకు అవినీతికి నిలయంగా మారుతున్నట్లు సమాచారం. ఈ ముగ్గురు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో వారి అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతోందన్న విమర్శలు లేకపోలేదు.**

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్**

వైసీపీతో సంబంధాలు గల ఉన్నతాధికారిని, ఉద్యోగి, కాంట్రాక్టర్ రూపంలో మరో వైసీపీ నాయకుడు ముగ్గురు ఏకమై జిల్లా వ్యాప్తంగా తమ పెత్తనాన్ని సాగిస్తున్నారు అన్న విమర్శలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. నాసిరకం పౌష్టికహారాన్ని పంపిణీ చేయడమే కాకుండా అందులో భారీగా కోతలు పెడుతూ.. వచ్చే అక్రమా ర్జనలు పంపకాలు చేస్తూ వ్యవస్థనే అవినీతిమయంగా మారుస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఆ శాఖలోని ఆ ముగ్గురిపై చర్యలు తీసుకోకపోతే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాక తప్పదన్న విమర్శలు టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు బహిరంగంగా వ్యక్తం చేయడం విశేషం.

**వచ్చి రాగానే అవినీతి వైపు ఆ ఉన్నతాధికారిణి..**

ఆఉన్నతాధికారిణి బాధ్యతలు చేపట్టిన అనతి కాలం లోనే భారీ ఎత్తున అమ్యమ్యాలు ప్రోగు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఉన్నతాధికారిని తిరుపతి జిల్లా నుంచి సత్య సాయి జిల్లాకు పదోన్నతపై బాధ్యతలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ మేడం వైసీపీలో ప్రధాన సామాజిక వర్గానికి చెందిన వారు కాగా ఇక్కడ పనిచేస్తున్న మరో ఉద్యోగి అదే సామాజిక వర్గానికి చెందినవారు కావడం ఆయన ఆశీస్సులతో బయట వ్యక్తి సబ్ కాంట్రాక్టర్ కార్యాలయంలో తిష్ట వేయడంతో వారి అవినీతి అక్రమాలు తారాస్థాయికి చేరాయి అన్న విమర్శలు సర్వత్రా వనిపిస్తున్నాయి. అంతేకాకుండా చిక్కీలు, పౌష్టికాహారం బాలామృతం పేరిట భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతు న్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

03



## జీ హుజూర్ అనడమే


# మా బాధ్యత

### న్యాయాన్యాయాలు మాకు పట్టవు

### ఇది డి.హీరేహాళ్ తహసీల్దార్ తీరు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మాకు న్యాయాన్యాయాలు పట్ట వు. ఎవరెటు పోతే మాకేంటి? రాజకీయ నాయకులకు జీ హుజూర్ అనడమే మా బాధ్యత, మా విధి అనే రీతిలో వ్యవహరిస్తున్నారు రాయదుర్గం నియోజకవర్గంలోని డి. హీరేహాళ్ మండల తహసీల్దార్ శ్రీనివాసులు, మండలంలోని మురడి గ్రామానికి చెందిన రైతులు బి. ఈశ్వర్ రెడ్డి, బి. సరస్వతి, బి.శివారెడ్డి, బి. అనంతలక్ష్మి లకు సర్వే నెంబర్ 19బి మరియు 19బి1 లో 10.31 ఎకరాల భూమి ఉంది. మెట్ట భూమిగా ఉన్న ఈ భూమి మధ్యలో 2022 కు ముందు అనామతు దారి ఉండేది. అదే ఏడాదిలో సర్వే చేయించగా రెవెన్యూ రికార్డుల ప్లాన్ ప్రకారం పొలం గట్టున రోడ్డు ఉన్నట్లు సర్వే మరియు రెవెన్యూ అధికారులు తేల్చారు. పై నలుగురు రైతులు కూడా పొలం గట్టున పొలం వదిలి బోర్లు వేయించి వ్యవసాయ తోటగా మార్చుకున్నారు. గత నాలుగేళ్లుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆ రస్తా విషయమై

మిగతా 2లో



## చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

# జిల్లాలో విజృంభిస్తున్న డెంగ్యూ

### ఒకేరోజు ఇద్దరు మృతి

**ఆత్మకూరు వద్ద మహారాష్ట్రకు చెందిన కాజల్, గుత్తి లో హర్షిత్ అనే చిన్నారి మృతి**

**పొంచి ఉన్న ప్రమాదం**



02

**జిల్లాలో డెంగ్యూ వ్యాధి విజృంభిస్తుంది. అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంతో ఇప్పటికే నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వందల సంఖ్యలో చిన్నారులు వైరల్ ఫీవర్ తో పెద్ద ఎత్తున చేరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు ఆసుపత్రికి మంగళవారం మహారాష్ట్రలోని రాయఘడ్ కు చెందిన ఎనిమిదేళ్ల కాజల్ అనే చిన్నారి వచ్చి మృత్యువాత పడింది.**

**అనంతపురం, మేజర్ న్యూస్**

## వైసీపీ ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాలను

# పట్టించుకున్న పాపాన పోలేదు

### ఎమ్మెల్యే సురేంద్రబాబు

03



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : గత వైసిపి ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాలను పట్టించుకోని పాపాన పోలేదని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని




## ప్రజా సమస్యల పరిష్కారం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని నందలపాడు లో వార్డు నందు పలుచోట్ల పాడైపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కౌన్సిలర్ విజయ్ కుమార్ విద్యుత్ అధికారులతో కలిసి నూతన స్తంభాలను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రజా సమస్యలే పరిష్కారంగా ముందుకు వెళ్తున్నారని, ఇందులో భాగంగానే రెండు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ఆపన్నులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే

### అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఆశయం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో జబ్బుల బారిన పడి ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాల్లన్నదే నా ఆశయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నా రు. ప్రజావేదిక వద్ద స్థానిక టీడీపీ నాయకులు, సీనియర్ పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 26 మందికి 29లక్షల రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపి రమేష్, పట్టణ టిడిపి కన్వీనర్ చర్మస్ వలి, రూరల్ కన్వీనర్ గొల్ల వెంకటేశులు, బ్రహ్మసముద్రం కన్వీనర్ పాలవంధ్ల శ్రీరాములు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సేవా పక్వాడ కార్యక్రమం



తాడిపత్రి, మేజర్ న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను నిర్దేశించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ లో ఉన్న గాంధీ విగ్రహం పరిసర ప్రాంతాల్లో బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, మాజీ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ చవ్వా రంగనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నా రంగనాయకులు, రూరల్ అధ్యక్షుడు శేషానంద రెడ్డి, మాజీ పట్టణాధ్యక్షుడు యు కృష్ణమోహన్ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు జూటూరు ఓబిరెడ్డి, వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సింగిరి లక్ష్మీనారాయణ, గంగాధర యాదవ్, శేష్ పాణి, విజయలక్ష్మి, సంజీవరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు

### వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మహిళ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే ఆమె ఆరోగ్యం ముఖ్యమని భావించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా ఆయుష్



మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్వస్థనారి - సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. బుధవారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వస్థనారి - సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా మహిళలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పోషణ అభియాన్ సందర్భంగా ఐసిడిఎస్ సిబ్బంది మహిళలకు, గర్భవతులకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## 'అంగీకార్ 2025' కర్రపత్రం విడుదల

### హౌసింగ్ డిపార్ట్మెంట్ పీడీ

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ శైలజ ఈరోజు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన %-% అర్బన్ 2.0 లో భాగంగా "అంగీకార్ 2025" కర్రపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పేదలకు గృహాలు మాత్రమే కాకుండా, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. "అంగీకార్ 2025" కార్యక్రమం ద్వారా ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా సౌకర్యాలు అందేలా, జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు వివరించారు. పి మే.2.0 అప్లికేషన్లను వేగవంతంగా పరిశీలించడం పీఎం, సూర్యఘర్ - ఉచిత విద్యుత్ యోజనను లబ్ధిదారులకు అందించడం వడ్డీ సబ్సిడీ పథకం కింద హోమ్ లోన్ సౌకర్యం కల్పించడం బలహీన వర్గాలకు ప్రత్యేక దృష్టి సారించడం ప్రతి ఇంటికి డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలు పూర్తయిన ఇళ్లకు గృహప్రవేశం సౌకర్యం కల్పించడం తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు రుణ గ్యారంటీ ఫండ్



పై అవగాహన ఈ కార్యక్రమంలో డీఈలుగా విజయ భాస్కర్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. కాసిం మేనేజర్, అలాగే ఏఈలు, వర్కింగ్ ఇన్స్పెక్టర్లు తదితరులు హాజరయ్యారు. పీడీ శైలజ గారు మాట్లాడుతూ.. "ఇళ్ల నిర్మాణం మాత్రమే కాదు, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవన వాతావరణం కల్పించడమే అంగీకార్ 2025 ప్రధాన లక్ష్యం. ప్రతి లబ్ధిదారుని హక్కుగా భావించి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వేలాది కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి" అని అన్నారు. జిల్లా ప్రజలకు గృహ యోజనలపై పూర్తి అవగాహన కల్పించడమే కాకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## జీ హుజూర్ అనడమే మా బాధ్యత

» మొదటి పేజీ తరువాయి



కోర్టులో కూడా కేసు నడుస్తోంది. అయితే ఈ మధ్య కాలంలో కొంతమంది రాజకీయ నాయకులు కావాలనే రైతులను రెచ్చగొట్టి గతంలో ఉన్నట్లుగానే పొలం మధ్యలో దారి వదలాలని గొడవలకు తెరలేపారు. ఈ ఘటనపై గత 15 రోజుల క్రితం ఆర్డీఓ వసంతబాబు కూడా క్షేత్రస్థాయికి వచ్చి రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉన్న దారిలోనే వెళ్లాలని సూచించారు. ఆర్డీఓ చెప్పిన పద్ధతి నచ్చకపోవడంతో స్థానిక రాజకీయ నాయకులు తహసీల్దార్ శ్రీనివాసులపై ఒత్తిడి తెచ్చారు. జీ హుజూర్ అంటూ అన్యాయానికే వత్తాసు పలికిన తహసీల్దార్ మాత్రం బుధవారం సంబంధిత పొలం రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ముందుగానే జేసీబీని సిద్ధం చేయించి, ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డిని వెంటపెట్టుకుని మురిడి గ్రామానికి బయలుదేరాడు. రెవెన్యూ రికార్డుల ప్లాన్ ప్రకారం ఉన్న రోడ్డును కాదని, వ్యవసాయ తోటగా కాక ముందు మెట్ట భూమిగా ఉన్న సమయంలో పొలాల మధ్య ఉన్న చోటనే జేసీబీతో దారి చేయించి, ఉడాయించారు. ఇదంతా నిమిషాల వ్యవధిలో చేయించి, సంబంధిత పొలం రైతులు సమాచారం అందుకుని వచ్చేలోగా అక్కడి నుండి వెళ్లిపోయారు. దీంతో రైతులు, గ్రామస్తులు తహసీల్దార్ శ్రీనివాసులు తీరుపై బహిరంగంగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ ఘటనపై తహసీల్దార్ ను వివరణ కోరడానికి పలుమార్లు ఫోన్ చేసినా, ఆయన కాల్ రిసీవ్ చేయకపోవడం గమనార్హం. ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డిని వివరణ కోరగా దారి కోసం రైతులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశారని, ఆ సమస్య పరిష్కారానికి వెళుతున్నాము. మీరు రావాలని తహసీల్దార్ పిలువగా,

## తహసీల్దార్ అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారు

### రైతులు శివారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మురడి గ్రామం

రెవెన్యూ రికార్డుల ప్లాన్ ప్రకారం దారి ఎలా ఉంటే అలా వెళ్లడానికి మేము మా పొలం తరువాతి పొలాలకు వెళ్లే రైతులకు సహకరిస్తాం. అయితే అలా కాకుండా పొలం మధ్యలోనే వెళ్లాలని పట్టబడితే వదలడానికి సిద్ధంగా లేము. గత 15 రోజుల క్రితం ఆర్డీఓ కూడా వచ్చి రెవెన్యూ రికార్డుల ప్లాన్ ప్రకారం, పొలం గట్టున రస్తా ఉందని తేల్చారు. పొలం మధ్యలో దారి పెట్టిన వారిపై పోలీస్ స్టేషన్ లో ఎందుకు పిర్యాదు చేయలేదంటూ సంబంధిత వీఆర్ ను గద్దించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రస్తా విషయం తలెత్తుతుందని తెలిసి 10 రోజుల క్రితం మేము కూడా హైకోర్టులో కేసు వేశాం. కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటాం. అయితే ఆర్డీఓ ఆదేశాలతో పాటు రెవెన్యూ రికార్డుల ప్లాన్ ను కూడా కాదని తహసీల్దార్ శ్రీనివాసులు వ్యవహరిస్తున్నారు. మాకు సమాచారం ఇవ్వకుండా తహసీల్దార్ మరియు ఎస్ఐ మా పొలంలోకి దౌర్జన్యంగా వెళ్లి, జేసీబీతో పొలం మధ్యలో రస్తా ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం. అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న తహసీల్దార్ పై మేము జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కలిసి పిర్యాదు చేస్తాం. అవసరమైతే తహసీల్దార్ తీరుపై హైకోర్టులో ప్రైవేటు కేసు వేయడానికి కూడా వెనకాడబోము.

ఆయనతో కలిసి క్షేత్రస్థాయికి వెళ్లి పూర్వకాలంలో ఉన్న ప్రకారం రస్తా చేయించి వచ్చినట్లు తెలిపారు.

## జిల్లాలో విజృంభిస్తున్న డెంగ్యూ

» మొదటి పేజీ తరువాయి



ఆమెతో పటు ఆమె సోదరీ కూడా ప్రస్తుతం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డెంగ్యూ వ్యాధితో చికిత్స పొందుతోంది. అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గం లోని గుత్తి ఆర్ఎస్ కు చెందిన రెండేళ్ల చిన్నారి హర్షిత్, హైదరాబాదులో గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లుగా స్థానికులు తెలియజేశారు.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరుతున్న చిన్నారులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగం చిన్నారులతో కిటకిటలాడుతోంది. జిల్లా వ్యాప్తంగా మలేరియా డెంగ్యూ జ్వరాలు బారినపడి చిన్నారులు పెద్ద ఎత్తున నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరుతున్నారు. గత వారం రోజుల నుంచి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగం కిటకిటలాడుతోంది. కనీస చర్యలు కూడా జిల్లావ్యాప్తంగా అధికార యంత్రాంగం చేపట్టకపోవ దంతో చిన్నారుల సంఖ్య రోజురోజుకు గణనీయంగా పెరుగుతోంది. ఈ అంశంపై ఇప్పటికైనా అధికారులు తమ మొద్దు నిద్రపోతే మరిన్ని మృత్యులు జరిగే ప్రమాదం ఉందని తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విష జ్వరాలు పెద్ద ఎత్తున విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రాణాలు కోల్పోతే తప్ప అధికార యంత్రాంగం చర్యలు చేపట్టలేని దౌర్భాగ్యమైన పరిస్థితి రాష్ట్రంలో ఉందంటూ ప్రతిపక్ష నాయకులు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చొరవ చూపాలని కోరుతున్నారు.

## స్వస్థ్ నారి - సశక్త్ అభియాన్ పరివార్

### ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని మండల వైద్యాధికారులు సోమేష్ కుమార్ తరుణ సాయి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వైద్యాధికారి సోమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అక్టోబర్ 2వ తారీకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రజలందరూ మీకు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో పాల్గొని అవసరమైన ఆరోగ్య సేవలు పొందాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని మహిళల ఆరోగ్యం కాపాడుకోవడానికి ఈ కార్యక్రమంలో పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు మహిళల ఆరోగ్యం పై అవగాహన పెంచడం మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం పోషకాహారాన్ని ప్రోత్సహించడం కుటుంబాలను స్వశక్తి చేయడం అనగా తమ జీవనోపాధికి శక్తివంతంగా పనిచేసే వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడానికి దోహదపడటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## - మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ

తాడిపత్రి, మేజర్ న్యూస్: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వేచ్ఛతోత్సవం అనే కార్యక్రమం న్ని తాడిపత్రి పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజుల పాటు పట్టణంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు పి.పి.ఈ కిట్లు, శుభ్రత గేర్ పంపిణీ చేశారు. అలాగే టిష్యూట్ నమోదు తప్పనిసరిగా ఉండాలని, వాహనాలు చెత్త సేకరణ సమయంలో ప్రజలకు వాయిస్ అలర్ట్ ద్వారా సమాచారం ఇవ్వాలని



సూచించారు. పురపాలక ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం నుండి అశోక్ పిల్లర్ వరకు శుభ్రత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే అన్నా క్యాంటీన్ వద్ద శుభ్రత కార్యక్రమాన్ని స్వయానా మున్సిపల్ కమిషనర్ నిర్వహించారు. అలాగే కొత్త కూరగాయలు మార్కెట్ నందు శుభ్రత పై అవగాహన కల్పించారు. జే సి ఎన్ ఆర్ ఎం మున్సిపల్ హై స్కూల్, ప్రకాశం మున్సిపల్ హైస్కూల్ నందు చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# నాగలాపురంలో విశ్వకర్మ జయంతి వేడుకలు

## తెదేపా యువ నాయకుడు గోవిందు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని నాగలాపురం పంచాయతీలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకలకు తెదేపా యువ నాయకుడు గోవింద్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు... విశ్వకర్మ పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం గోవిందు మాట్లాడుతూ ఎంతోమందికి ఆదర్శనీయంగా నిలిచిన విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించడం సంతోషదగ్గ విషయమని సేవలను కొనియాడారు.. ఈ నేపథ్యంలో నాగలాపురం గ్రామంలో సీనియర్ నాయకులతో కలిసి ఆయన పూలమాలతో ప్రతిమలకు జయంతి వేడుకలను నిర్వహించారు... ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ గుండ్లపల్లి వెంకటేశులు, తిమ్మన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ శాఖలో అంతా వారిదే పెత్తనం!!

›› మొదటి పేజీ తరువాయి

### అవినీతిలో రారాజు ఆ ఉద్యోగి...




స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఆ ఉద్యోగి పేరు చెబితే చాలు అమ్మో అంటూ హడలెత్తిపోతుంటారు. ఆయనతో విభేదించి విధులు నిర్వర్తించాలంటే కత్తి మీద సామే. ఆయన అవినీతిలో రారాజే... ఆ శాఖ ఉద్యోగులను బెదిరించి భయభ్రాంతులను చేయడం ఆయన నైజం.... ఒకప్పుడు సామాన్య కుటుంబానికి చెందిన ఈ ఉద్యోగి 100 కాదు 200 కాదు ఏకంగా రూ.1000 కోట్లకు అధిపతిగా మారాడు అన్న విమర్శలు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. తన కుమారుడి పేరిట చిక్కిల ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడమే కాకుండా శిశు సంక్షేమ శాఖ సప్లై చేసే పౌష్టికాహారానికి కాంట్రాక్టు దక్కించుకొని భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారన్నది జగమెరిగిన సత్యమే. నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అభ్యర్థులను గెలిపించడం కోసం దాదాపు 5 మంది వైసీపీ అభ్యర్థులకు భారీ ఎత్తున నిధులు ఏర్పాటు చేసినట్లు రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇతని మాటను శాఖలో ఎవరైనా ఖాతరు చేస్తే వారికి ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపే వరకు ఆయనకు మనశ్శాంతి ఉండదనే విమర్శలు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. సభ్య సమాజం తలదించుకునేలా మహిళా ఉద్యోగులపై అసభ్యంగా ప్రవర్తిస్తూ నీచంగా వివరిస్తున్న ఈ ఉద్యోగుపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.



### వైసిపి వీరాభిమానిగా కాంట్రాక్ట్ అవతారమెత్తి..

పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి. ఈయన పదేళ్ల క్రితం సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి... ఇప్పుడు రూ.100 కోట్లకు పడగలెత్తాడు. ఈ వ్యక్తి ఆ ఉద్యోగికి సమీప బంధువు కావడం ఆయన ఆశీస్సులతో శ్రీ శిశు సంక్షేమ శాఖలో సబ్ కాంట్రాక్టర్ గా చేరారు. ఈయన భార్య అదే శాఖలో అంగన్వాడీ కార్యకర్త. తనకున్న పలుకుబడితో వెంగళమ్మ చెరువు నుంచి ప్రధాన కార్యాలయానికి సమీపంలో కొత్తగా సెంటర్ ను ఏర్పాటు చేయించి అందులో భార్యను బదిలీ చేయించారు. ఈయన కదిరి, పుట్టపర్తి, పెనుగొండ ప్రాంతాలకు కోడిగుడ్లు, బలామృతం, చిక్కీలు, తదితరు వాటిని సబ్ కాంట్రాక్టర్గా పంపిణీ చేస్తుంటారు. కుళ్ళిన కోడిగుడ్లు నాసిరకం బాలామృతం చిక్కిలు బాల సదన్ కిట్లు (రాగి పిండి అటుకులు బెల్లం ఖర్జూర) పంపిణీ చేస్తూ అటు అక్రమ అవినీతికి పాల్పడమే కాకుండా అటు చిన్నారులు ఇటు బాలింతలు గర్భిణీల కడుపు కొడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. వైసీపీకి వీర విధేయుడుగా ఉన్న ఈయన, ఆ ఉద్యోగి తోపాటు ఉన్నతాధికారిని ఆశీస్సులు నిండుగా ఉండడంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వ్యవస్థనే శాసిస్తూ అధికారినులపై పెత్తనం సాగించే స్థాయికి ఎదిగాడని ఆ శాఖ వర్గీయులు పేర్కొంటున్నారు. **స్టేషనరీ పంపిణీ, హోర్డింగ్ ఏర్పాటు లో జరుగుతున్న అవతవకలపై మరో సంచికలో.**

## వైసీపీ ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాలను

# పట్టించుకున్న పాపాన పోలేదు

›› మొదటి పేజీ తరువాయి

ప్రజా వేదికలో అంగన్వాడి ఉద్యోగస్తులతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మినీ అంగన్వాడీలను ఆపరేట్ చేయడం, అంగన్వాడి టీచర్లకు వేతనాలు పెంచడంతో అంగన్వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేశామన్నారు. అంగన్వాడీల టీచర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో మినీ అంగన్వాడీ కేంద్రంలో ఆపరేట్ చేయడమే కాకుండా అంగన్వాడి వ్యవస్థకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి అధికారులతో పాటు, రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉన్నారన్నారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు అంగన్వాడి టీచర్లతో కలిసి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అంగన్వాడి టీచర్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి


పామిడి, మేజర్ న్యూస్ : పామిడి సమీపంలోని 44వ జాతీయ రహదారిపై ఆద్యా రెస్టారెంట్ సమీపాన బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ(40-50) మృతి చెందింది. బెంగుళూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఆమె అక్కడకక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నలుపు కలర్ చీరను మృతురాలు ధరించి ఉంది. పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# పొలం దారి వివాదంపై పరిశీలించిన తహసిల్దార్ , ఎస్ఐ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎన్నో సంవత్సరాలుగా రైతులు వెళ్లే దారిని ఓ వ్యక్తి అడ్డు కట్ట వేసిన నేపథ్యంలో బుధవారం రైతుల విజ్ఞప్తి మేరకు తాసిల్దార్ ఎస్. శ్రీనివాసులు, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడారు... అడ్డుకట్టు వేసిన రైతుకు నచ్చ చెప్పడంతో పొలాలకు వెళ్లే పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.. ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, సర్పంచ్ గంగన్న, ఆర్ఐ వంశీకృష్ణ సాయి, వీఆర్వో రఘు, వరదరాజులు, డీలర్ చన్న వీర, పరమేష్, తమ్మేపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని అండేపల్లి గ్రామంలో జరిగిన మారెమ్మ జాతరలో మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి పాల్గొన్నారు. గ్రామ వైసీపీ నాయకుల ఆహ్వానంతో మారెమ్మ జాతరకు హాజరైయ్యారు. తలారి రంగయ్య, తిప్పేస్వామిలకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎంపీ తలారి రంగయ్య మారెమ్మ అమ్మవారి దేవాలయం చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వస్థ్ నారీ... స శక్త్ పరివార్ అభియాన్ పోస్టర్లను విడుదల చేసిన మండల వైద్యాధికారిని నికిత



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం పోస్టర్లను మండల వైద్యాధికారిని నికిత విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబలుగా తీర్చిదిద్దడం కోసం స్వస్థ్ నారీ స శక్త్ పరివార్ అభియాన్ అనే శిభిరాలను నేటి నుంచి అక్టోబర్ 2వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ లో 80వ సారి రక్తదానం చేయడం జరిగిందని భారతీయ జనతా యువమోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతో పాటు రక్తదానంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# దేవరలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని గోపులాపురం గ్రామమునందు జరిగిన దేవరలో రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులతో పాటు రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి విచ్చేశారు. వీరికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బసవరాజు, నవీన్ కుమార్, ఆది, గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నేపల్లి గ్రామంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ బుధవారం బ్రహ్మసముద్రం మండలం



కన్నేపల్లి గ్రామంలో మండలం పార్టీ కన్వీనర్ పాలబండ్ల శ్రీరామ్ సూచన మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రామన్న, మాజీ సర్పంచ్ మల్లికార్జునప్ప, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ పాత లింగ, డీలర్ రాజేష్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, గ్రామ పంచాయతీ ట్రెజరర్ ఉమేష్, రోడ్డు నింగప్ప, అనిమేటర్ రాజేష్, ముద్దలాపురం శివప్రసాద్, గోవిందు, రామాంజనేయులు, మాలింగ, హనుమంత రాయుడు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో 8వ రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో 8వ రాష్ట్రయ మాస కార్యక్రమం బెలుగుప్ప అంగన్వాడి సెంటర్ 2 లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ ఈ మాసం ప్రధాన లక్ష్యం గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు ఆరోగ్యం సంరక్షణ మరియు పోషకాహార సేవలను బలోపేతం చేయడం ముఖ్య కారణం తెలిపారు. పిల్లలకు ఆరోగ్యం కోసం సరైన ఆహారం, పుట్టిన గంటలోపు పిల్లలకు తల్లి మాతృపాలు ఇవ్వడం శిశువు ఆరోగ్యానికి చాలా ముఖ్యం అనీ, ఆరు నెలల వరకు తల్లిపాలు శ్రేయస్కారమని, ఆరు నెలల తర్వాత పోషకాహార తక్కువగా మోతాదులో, మృదువుగా శుభ్రంగా చేసి తినిపించడం. పిల్లలకు సరైన సమయానికి ఆహారం ఇవ్వడం, రోజుకు 8, 10 సార్లు తల్లిపాలు, రెండు నుంచి మూడు సార్లు ఘన ఆహారం ఇవ్వడం, శుభ్రత పాటించి చేతలు శుభ్రంగా కడుకోవడం నీరు ఆహార శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

## వాహన మిత్ర కింద దరఖాస్తు చేసుకున్న ఆటో డ్రైవర్లు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆటో డ్రైవర్లు వాహన మిత్ర ఆర్థిక సహాయం కొరకు పంచాయతీ కార్యాలయంలో బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర కింద ఒక్కొక్కరికి 15 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేయడంలో భాగంగా ఈ నెల 17 నుంచి 19వ తేదీ లోపు గ్రామ వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ సూచించిందని, అందులో భాగంగా మొదటి రోజు ఆటో డ్రైవర్లు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అక్టోబర్ 1వ తేదీ నేరుగా వారి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం సూచించిన విధంగా ఆటో డ్రైవర్లకు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ వంటి ముఖ్యమైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కేంచరాముడు, ఆటో డ్రైవర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని అండేపల్లి గ్రామంలో బుధవారం జరిగిన మారెమ్మ జాతరలో ఎమ్మెల్యే అమలినేని సురేంద్రబాబు పాల్గొని మారమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మారమ్మ దేవత ఆశీస్సులతో మన ప్రభుత్వం అనేక రంగాల్లో ముందంజలో ఉన్నదని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కార్యకర్తలకు తెలియజేశారు. మార్కెట్ యార్డు డైరెక్టర్ బాగేపల్లి రాజా, గ్రామ టీడీపీ నాయకులు, ఆహ్వానం మేరకు మండల టీడీపీ నాయకులతో కలసి మారెమ్మ జాతరలో పాల్గొన్న టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ, హనుమంతరాయుడు, శేఖర్ ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించి వారి ఇచ్చిన అతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమిలినేని ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో దేశ ప్రధాని ఎవరికీ తలవంచని దీరుడు, ప్రపంచ దేశాలు గర్వించదగిన నాయకుడు నరేంద్ర మోడీ అని ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక టీడీపీ నాయకులు బీజేపీ, జనసేన నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బి జె పి అధ్యక్షులు మల్లారెడ్డి, తాలూకా అధ్యక్షులు దేవరాజు బి జె పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవికతకు దర్పం పట్టేలా ఓటర్ల జాబితా

### ఆల్ పార్టీ మీటింగ్ లో ఈఆర్ ఓ రవిశంకర్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** వచ్చే ఏడాదిలో జరిగే స్థానిక ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు చేపట్టి, విమర్శలకు తావివ్వకుండా, వాస్తవికతకు దర్పం పట్టేలా జాబితా సిద్ధం చేయడానికి అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఎలెక్టరోల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎన్. రవిశంకర్ రెడ్డి కోరారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ సమావేశ భవనంలో ఆయన వివిధ మండలాల తహసీల్దార్లు, అన్ని పార్టీల నాయకులతో బుధవారం ఓటర్ల జాబితా సవరణపై సమావేశం నిర్వహించారు. ఫారం 6 నుండి 8 వరకు మీరిచ్చిన ధరఖాస్తులను బీఎల్ఓ లతో పాటు సంబందిత అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవం అని తేలితేనే మీరిచ్చిన ధరఖాస్తు ప్రకారం నిర్ణయం తీసుకుంటామన్నారు. కావున ఆయా వార్డుల్లో గాని, గ్రామస్థాయిలో గాని మరణించిన వారు, స్థానికంగా లేని వారు లేదా డబుల్ ఓటర్లు గా ఉంటే అలాంటి వారిని గుర్తించి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులను ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. 1200 మంది ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను హేతుబద్దీకరణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషర్ దివాకర్ రెడ్డి, రాయదుర్గం, గుమ్మగట్ట, కణేకల్లు తహసీల్దార్లు నాగరాజు, రజాక్ వలి, బ్రహ్మయ్య, ఈడీటీ సుజాత, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ రెడ్డి, బీఎల్ఓ లతో పాటు టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, సీపీఎం నాయకులు నాగరాజు, మల్లికార్జున, ఆప్ నాయకుడు బాబు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాగసముద్రంలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్"




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామం నందు ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్వస్థ నారి స్వసక్త పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తులసమ్మ, ఎంపీటీసీ నాగలక్ష్మి, సర్పంచ్ నాగసముద్రం వచ్చారు. ఎంపీటీసీ తులసమ్మ మాట్లాడుతూ ఇంటిలో ఆడవారు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుంది అనే అనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆడవాళ్లు అందరూ ఈ కార్యక్రమంలో భాగంగా జరిపే ఆరోగ్య శిబిరాలలో అందించే సేవలను ఉపయోగించుకోవలసినదిగా కోరారు. నాగసముద్రం సర్పంచ్ నాగలక్ష్మి మాట్లాడుతూ సీహెచ్ ఓ ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్ల చే క్యాన్సర్ పరీక్షలు సర్వే నిర్వహించడం జరుగుతుందని ఈ సర్వే కి ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా కోరారు. మెడికల్ ఆఫీసర్ అయినటువంటి డాక్టర్ బాబు మాట్లాడుతూ ఆడవారి ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం వారు అందించే అన్ని సేవలు సంబంధించిన వివరములను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ స్వస్థనారి స్వస్థ పరివార అభియాన్ మెడికల్ క్యాంప్ అన్ని సచివాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గనుక ఆయా సచివాలయం వారు వారి సచివాలయాల్లో నిర్వహించబడుతున్న క్యాంప్స్ కు హాజరై ఈ కార్యక్రమంలో నిర్వహించే అన్ని రకాల సేవలను పరీక్షలను ఉపయోగించవల్సిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేఖ దర్మటాలజిస్ట్ మరియు నాగసముద్రం పిహెచ్సి మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ నవీన్ బాబు, డాక్టర్ వీణ, సిహెచ్ఓ ఎం పి హెచ్ ఈ ఓ సూపర్వైజర్స్, సీహెచ్ ఓ లు ఏఎన్ఎం లు మరియు ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## నిర్దేశిత సమయానికి ఈ పంట నమోదు పూర్తి చేయాలి

### ఏడిఏ సత్యనారాయణ



**విడపనకల్, మేజర్ న్యూస్ :** నిర్దేశిత సమయం సెప్టెంబర్ 30వ తేదీ లోపు రైతులు ఖరీఫ్ లో భాగంగా సాగుచేసిన పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేయాలని ఏడిఏ సత్యనారాయణ రైతు సేవ కేంద్రం సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని పొలికి గ్రామంలో ఏవో హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది. కార్యక్రమాన్ని నిర్వహించగా ఏడిఏ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులు సాగు చేసిన కంది పంట పొలాలను పరిశీలించి రైతులకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. వేప నూనె 5 ఎం ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి ముందస్తుగా పిచికారి చేసుకున్నట్లయితే పురుగు సంబంధించిన గుడ్లు చితికిపోయి పురుగు ఉధృతి తగ్గుతుందని అవగాహన కల్పించారు. ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పంట నమోదులో అలసత్వం ప్రదర్శించకుండా పంటల నమోదును వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోపు ఈ పంట పూర్తి చేస్తేనే రైతులకు ప్రభుత్వం నుంచి అందే వ్యవసాయ పథకాల లబ్ధి సాకారం అవుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్ నాథ్, వీహెచ్ఏ రోజా, రైతులు శ్రీరాములు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రమిక వ్యాధులపై ప్రజలకు అవగాహన

### పెద్ద కౌకుంట్ల పిహెచ్సిలో స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సంక్రమిక వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, క్షయ, కుష్టి, అతిసార వ్యాధులపై ప్రజల అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు. వెంకటరమణ తెలిపారు. బుధవారం మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో గర్భవ తులు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి అవసరమైన చికిత్స అందించారు. అసంక్రమిక వ్యాధులైన మధుమేహం, అధిక రక్త పీడనం, గుండె జబ్బు, ఇతర ప్రమాదకరమైన క్యాన్సర్ సంబంధం వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి హాజరైన బాధితులకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు. వెంకటరమణ పౌష్టికాహారం, గర్భవతులు, పిల్లలకి అందించే టీకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అరుణ కుమారి, సూపర్వైజర్ నాగరత్నం, ఆరోగ్య సహాయకులు ప్రసాద్ రావు, ఎం ఎల్ హెచ్ పి లు పవన్ కళ్యాణ్, జ్యోతి, దివ్య, ఎల్టి భవాని, ఫార్మసిస్ట్ హరిత, ఏఎన్ఎం లు వెంకటలక్ష్మి, కళావతి, ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వేరు కుళ్ళు తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

### వెలిగొండ గ్రామంలో పొలం పిలుస్తోంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం కంది పంట శాకీయ దశలో ఆరోగ్యంగా ఉందని, వర్షం అధికమైతే కందికి వేరు కుళ్ళు తెగులు సోకే ప్రమాదం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో రామ కృష్ణుడు తెలిపారు. బుధవారం మండలంలోని వెలిగొండ లో ఏవో రామకృష్ణుడు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు సాగు చేసిన కంది పంటలను పరిశీలించారు. పంటకు వేరు కుళ్ళు తెగులు నివారణకు అవసరమైన చర్యలను సూచించారు. మెటల్ లాగ్జిల్ , మ్యాన్కో జబ్ కలిపి తయారైన మందును 1 గ్రా 1 లీటరు నీటికి కలిపి 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. పూత సమయంలో పూతలో మారుకా మచ్చల పురుగు వచ్చే ప్రమాదం ఉందని, దీని నిర్మూలనకు క్లోరోనిట్రా నిల్ ప్రోల్ ఎకరాకు 60 ఎం. ఎల్ చొప్పున 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే మేలన్నారు. అదేవిధంగా కాయ తొలుచు పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 100గ్రా ఎకరాకు 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటరమణ, వ్యవసాయ సహాయకులు షఫీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

### – ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్



పామిడి, రూరల్ మేజర్ న్యూస్ న్యూస్: ఆరోగ్యమే మహాభాగ్యమని ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధి కారి డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలోని పీహెచ్ సీలో బుధవారం స్వస్త్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు ఆరోగ్యము, విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 16వ తేదీ వరకూ అన్ని అంగన్వాడీ కేంద్రాలు, సబ్ సెంటర్లలో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేపట్టడం, పౌష్టికా హారంపై అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని రకాల హెల్త్చకప్ కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మినారాయణమ్మ, సీహెచ్ తులసమ్మ, హెల్త్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుమరిలో స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ నిర్వహణ..



మడకశిర రూరల్ న్యూస్: సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ,గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు కల్లుమర్రి గ్రామంలో ఐసిడిఎస్, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ–స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా మడకశిర మండల కన్వీనర్, కల్లుమరి నాగరాజు పాల్గొన్నారు.అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన స్త్రీలకు శ్రీమంతం వంటి తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్య క్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగడివాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో చోదకులకు ఆర్థిక సాయం

### – దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

తాడిపత్రి, మేజర్ న్యూస్: స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించిన కూటమి ప్రభుత్వం .. మహిళా ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో ఆటో డ్రైవర్లు ఆదాయం కోల్పోతున్నారని గుర్తించి వాహన మిత్ర పథకంలో ఆర్థిక సాయం అందించేందుకు సమాయత్తం అవుతోంది. ఈ పథకంలో ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ఈనెల 10వ తేదీన అనంతపురంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. తాడిపత్రి నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 1700 మంది కార్మికులు ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉచిత ప్రయాణం కారణంగా ప్రధాన మార్గాల్లో బస్సులు మహిళలతో కిటకిటలాడుతున్నాయి. ఆటోలు ఎక్కే వారి సంఖ్య తగ్గింది. గతంలో ఒక్కో ఆటో డ్రైవరు రోజుకు రూ.500 నుంచి రూ.1000 వరకు సంపాదించేవారు. ఇప్పుడు ఆదాయం తగ్గడంతో రుణ వాయిదాలు, ఇంధనం ఖర్చులతో కుటుంబాన్ని పోషించుకోవడం భారంగా మారిందని గగ్గోలు పెడుతున్నారు.

### అర్హతలు ఇవీ

గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయంలో ఆటో చోదకులకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలు అర్హుల ఖాతాల్లో జమ చేయనుంది. అర్హులైన ఆటో డ్రైవర్లు గ్రామ, వార్డు సచివాలయ అధికారులకు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఈనెల 17వ తేదీ బుధవారం నుంచి 19వ తేదీ శుక్రవారం వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరిశీలన అనంతరం 24వ తేదీన అర్హుల జాబితా విడుదల చేస్తారు. ఆదాయ పనులు చెల్లించేవారు, 300 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగించేవారు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకానికి అనర్హులని అధికారులు తెలిపారు. ఆటో డ్రైవర్లు, మోటారు క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు వాహనం ఆర్సీ, బ్యాంకు పాసుబుక్కు, తెలుపు రేషన్ కార్డు నకళ్లు అందజేయాలి.

## మహిళా చట్టాలపై అవగాహన



కొత్తచెరువు, మేజర్ న్యూస్ : మహిళా చట్టాలపై పాఠశాల అవగాహన కార్యక్రమం బుధవారం పుట్టపర్తి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు.శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ,మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల ఆదేశాలు మేరకు పుట్టపర్తి శక్తి టీం, సఖి సెంటర్ అధ్యక్షతన శివ సాయి విద్యానికేతన్ పాఠశాల మైలేపల్లి గ్రామము లో విద్యార్థులకు సఖి సెంటర్ సిబ్బంది ఉమాదేవి, లాయర్ బిందు పారామెడికల్ రమా, జ్యోతి బాలల హక్కుల గురించి, చైల్డ్ మ్యారేజ్ అక్ట్ 2006, పోక్సో యాక్ట్ 2012 చట్టాల పైన పౌష్టిక ఆహారం యొక్క ప్రయోజనాల పై అవగాహన కల్పించారు . సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావ్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని వేమారెడ్డి సర్కిల్ నందు భారతీయ జనతా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు సేవా పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, కదిరి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచపెట్టారు. ఆపై అన్నదాన కార్యక్ర మాన్ని సైతం నిర్వహిం చారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 14 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 11 సంవత్సరాలు భారత ప్రధానిగా కొనసాగుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం భారత దేశ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగవ స్థానంలో నిలిపిన ఘనత ప్రధానమంత్రికే దక్కుతుందన్నారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ మూడవ స్థానానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. అలాగే 11 సంవత్సరాల పాటు దేశంలో మేకింగ్ ఇం డియా పేరుతో ఉత్పత్తులు పెంచడంతోపాటు ఉద్యోగాలు సృష్టించి నట్లు పేర్కొన్నారు. భారత ప్రధాని మరిన్ని జన్మదినాలు జరుపుకోవా లని, దేశ ప్రజలకు మరింత కాలం సేవ చేయాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తలుపుల గంగాధర్, కేశవరెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, సమీ వుల్లా ,సోమశేఖర్ రెడ్డి ,సాదిక్ భాష, మైనుద్దీన్, కృష్ణవేణి , అశోక్ ,రమేష్ బాబు, వెంకటరమణ, తిమ్మరాజు, గోవర్ధన్, మార్కండేయ, వెంకటేష్, అంకాలప్ప, దస్తగిరి, జనార్ధన్, హరీష్, నారాయణ, శీను, లక్ష్మీనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులలో టెట్ తప్పనిసరి అర్హతను మినహాయింపు ఇవ్వాలి

### – జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా ప్రధానికి వినతిని పంపిన ఆపాస్ నాయకులు



**అనంతపురం మేజర్ న్యూస్:** సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరూ పదోన్నతులు తీసుకోవాలన్న, 2010 తర్వాత పదోన్నతులు తీసుకున్న ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష అర్హత తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 11న ఇచ్చిన తీర్పుపై అనంతపురం జిల్లా ఆపాస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంగ్ (ఏపీ ఆర్ ఎస్ ఎం) నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో సంబంధిత ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ద్వారా ప్రధానమంత్రి కి విన్నవించాలనే పిలుపులో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనూ ఆపాస్ నాయకులు ఏవో అలెగ్జాండర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆపాస్ నాయకులు మాట్లాడుతూ 2010కి ముందు ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగాలు పొందిన వారందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఏ బి ఆర్ ఎస్ ఎం వినతి పత్రాన్ని ప్రధానమంత్రి కి పంపాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు పి శివ ప్రసాద్ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ఎంతో అవసరం

### – జడ్పీ సీఈఓ శివశంకర్



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసర మని జడ్పీ సీఈఓ శివశంకర్ పేర్కొన్నారు. మండలం లోని ఎద్దులపల్లి గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరను పర్యవేక్షించారు. చెత్త సేకరణ, సచివాలయ సిబ్బంది పని తీరుపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతిరోజూ ఇంటింటికి వెళ్లి చెత్తను కచ్చితంగా సేకరించా లన్నారు. పంచాయతీ అదాయం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ తేజోత్స్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడి పుట్టినరోజు వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సం దర్భంగా నల్లచెరువు సేవా పక్వాడ్ ఇంచార్జ్ వై రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేకు కోసి ప్రధానమంత్రి కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక కేంద్రంలో రోగులకు పాలు బ్రేడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిటి ఆంజనేయులు, వెంకటనారాయణ, రఘునాథ్ రెడ్డి, శంకర ,నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బందికి వేతన వెతలు

### – 13600 అందిస్తామని 12099 జమ చేశారు – అగమ్య గోచరంగా వారి పరిస్థితి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత కొన్నేళ్ల నుంచి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి వేతన వేతలు తీవ్ర ఇబ్బందులుగా మారాయి. ఇటీవల ఎక్సూర్ట్ కంపెనీ నుంచి ఈగల్ కంపెనీకి సెక్యూరిటీ వ్యవహారం మారింది. మారిన నూతన కంపెనీకి అనుగుణంగా ప్రత్యేకమైన చొరవతో జీతాన్ని పెంచి అదే విధంగా గతంలో బకాయి పడ్డ వేతనాలను కూడా అందిస్తామని సెక్యూరిటీ సిబ్బందికి సంబం ధించిన నాయకులు చెప్పారు. కానీ బుధవారం వారికి జమ చేసిన జీతాలలో స్పష్టత లేకుండా పోయిందంటూ వాపోతున్నారు. ఆగస్టు నెలకు సంబంధించి కొందరికి 8000 మరికొంతమందికి 9000 ప్రకారం జీతాలను అందించారని. అయితే ప్రస్తుతం అందించిన జీతాల వ్యవహారం 12099 చెల్లించారని, సూపర్వైజర్లకు 14600 రూపాయలను అందించి తమపై వివక్ష చూపుతున్నారని సెక్యూరిటీ సిబ్బంది వాపోతున్నారు. అదేవిధంగా బకాయి పడ్డ వేతనాలు ఏమయ్యాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు తమపై ఆసుపత్రి




భారం అంతా మోపుతున్నారని కానీ తమ జీతాలకు మాత్రం వారు ఎలాంటి భరోసా అందించకుండా తమను వెట్టిచాకిరి గా వాడుకుంటున్నారు అంటూ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అదేవి ధంగా గత రెండు నెలల నుంచి కనీసం పిఎఫ్ కూడా కట్టకుండా జీతాలను వేస్తున్నారంటూ సెక్యూరిటీ సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు చెల్లించే మొత్తానికి సంబంధించి ఎలాంటి స్పష్టత లేకుండా జీవనం గడుస్తుందని వారు ఆపోతున్నారు. ఈ సందర్భంగా తమకు స్పష్టతతో జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని సెక్యూరిటీ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

# మహిళల ఆరోగ్య రక్షణే దేశ బలానికి పునాది

- క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు తప్పనిసరిగా చేయించుకోవాలి
- హరీష్ బాబు పిలుపు.



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం, ధర్మవరం మండలంలోని నిమ్మలకుంట గ్రామ పిహెచ్‌సి లో "స్వస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు అనేక అభియాన్లు జరుగుతున్నాయని తెలిపారు. వాటిలో భాగంగానే మహిళల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ను మధ్యప్రదేశ్ లో ప్రారంభించారని పేర్కొన్నారు.అధిక రక్తపోటు, మధుమేహం, కేన్సర్ వంటి వ్యాధులను నిరోధించాలంటే క్రమం తప్పకుండా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలని, ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినప్పటికీ, మహిళలు ఇంకా ముందుకు రావడంలో వెనుకంజ వేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తదుపరి దర్శినమల గ్రామ పిహెచ్‌సి లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సందేశాన్ని వర్చువల్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, రూరల్ అధ్యక్షులు చంద్ర, నిమ్మలకుంట శ్రీనివాసులు, శివా, హరి యదవ్, పోతుకుంట రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయి

-నేటి నుండి అక్టోబర్ 2 వరకు మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాలు
-ఐసిడి ఎస్ పి డి నాగమణి



రాప్తాడు మేజర్ న్యూస్ : స్త్రీలు కుటుంబంలో ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబ సభ్యుల సంపూర్ణ ఆరోగ్యం పై ఆమె ప్రభావం చూపుతోందని మహిళల ఆరోగ్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తోందని ఐ సి డి ఎస్ పి డి నాగమణి అన్నారు . బుధవారం స్థానిక ప్రాథమిక వైద్య శాలలో వైద్యాధికారి శ్రావణి, శివకృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ సి డి ఎస్ పి డి నాగమణి , సిడిపిఓ ఉమా శంకరమ్మ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళల కోసం ఎన్నో పథకాలు తెచ్చి వారి అభివృద్ధికి తోడ్పడుచున్నాయని అదేవిధంగా మహిళలు సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాల్ ,మండల కన్వీనర్ పంపు కొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, ఏవో భాను రేఖ , ఎంఈఓ కుల్లాయప్ప ,నోడల్ ఆఫీసర్ విష్ణు , వైద్య సిబ్బంది శివ ప్రసాద్ , అరుణ , శ్రీధర్ బాబు ఏఎన్ఎం , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# దుద్దేకుంటలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

పాల్గొన్న డాక్టర్ కార్తీక్ రెడ్డి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం కోసం సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహిళాల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమం చేపడుతుందని, ముఖ్యంగా స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి మహిళని ఆరోగ్య పరంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, వాటి ఆధారంగా ఏరకమైన వ్యాధులు ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయో, ఏ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకొని వాటి ఆధారంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, ఆరోగ్య ఉప కేంద్రాలలోనూ, 15 రోజుల పాటు మహిళలకు వైద్య పరీక్షలు మరియు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. దుద్దేకుంట గ్రామంలో మొత్తం 221మందికి వైద్య సేవలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ కార్తీక్ రెడ్డి తెలిపారు. అలాగే గురువారం బెలుగుప్ప ప్రాథమిక వైద్యశాలలో "స్వస్త్ నారి" కార్యక్రమం ఉంటుందని, కావున బెలుగుప్ప గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు చేయించుకోవాలని ఈ కార్యక్రమానికి స్పెషలిస్ట్ మహిళ డాక్టర్ వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, వైద్య సిబ్బంది పద్మావతి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రగ్బీ క్రీడలో ప్రతిభ చాటిన క్రీడాకారులు

చిన్న హొతూర్ జడ్పీ ఉన్నత పాఠశాల
క్రీడాకారులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఆర్డిటి క్రీడా మైదానంలో రగ్బీ పోటీ లో ప్రతిభ చాటి, రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను చిన్న హొతూర్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, పిడి ప్రభాకర్ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా పిడి ప్రభాకర్ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 19 రగ్బీ ఎంపికలో పాల్గొన్న చిన్న హొతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతిభ కనబరిచిన 5మంది క్రీడాకారులు రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 14 రగ్బీ పోటీలో 1. అనిత 2. బి శ్రీ సూర్య 9వ తరగతికి చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 19 రగ్బీ పోటీల్లో సి. వైష్ణవి, మల్లి, మురారి 9వ తరగతికి చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులు కర్నూల్, అనంతపురం లో జరిగే స్టేట్ మీట్లో పాల్గొంటారని హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు మరోసారి అభినందించి ప్రశంసించారు.

# నార్సింపల్లిలో యూరియా పంపిణీ



తాడిమర్రి, మేజర్ న్యూస్ మండలంలోని నా ర్సింపల్లి గ్రామంలో గురువారం సబ్సిడీ ఎరువులు యూరియా డిపి పి పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవర రాము ప్రధాన కార్యదర్శి వైస్ ఎంపీపీ క్రిష్ణమ నాయుడు,ఎంపీ ఇ ఓ రుక్మిని తదితరులు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా దేవర రాము మాట్లాడుతూ దేశంలో యూరియా డిమాండ్ పెరిగిపోతుందని రైతులు యూరియా వాడకం తగ్గించడం ద్వారా పోషకాహార పదార్థాలు లభిస్తాయన్నారు రైతులందరికీ కూటమి ప్రభుత్వం యూరియా అందిస్తుంది అని తెలిపారు .

# ప్రధాని జన్మదిన వేడుకలు, రోగులకు పాలు, బ్రెడ్ పంపిణీ



తాడిమర్రి మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ పార్టీ మండల కన్వినర్ దేవర రామోహన్ , ధర్మవరం నియోజకవర్గ బాధ్యుడు గంగలకుంట గోపాలరెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రధాని మోడీ దేశ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం మాకు సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. ఆసుపత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్ అందించడం ద్వారా వారు త్వరగా కోలుకోవాలని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచి బండారు బాలమ్మ , కిష్టప్ప పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు బిల్లే చంద్ర మోహన్ , గంగాధర్ హాజరయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో భాగం పంచుకున్నారు. రోగులు బీజేపీ నాయకుల సేవకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయ పార్టీలు యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలి

. రాష్ట్ర యాదవ ప్రధాన కార్యదర్శి పరంధామ యాదవ్
నూతన యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక..




రామగిరి మేజర్ న్యూస్: యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర యాదవ ప్రధాన కార్యదర్శి పరంధామ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం రామగిరి మండలం గరిమేకలపల్లి గ్రామంలోని వీరవోబొమ్మ దేవాలయంలో నూతన యాదవ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యాదవుల ఆరాధ్య దైవం వీర ఓ బొమ్మ శ్రీకృష్ణుడు లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన కమిటీని యాదవుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల సమస్యలను పరిష్కరించుకోవాలని, రాజకీయ పార్టీలు యాదవులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా జి ఆదినారాయణ (మంగాపురం) ,ఉపాధ్యక్షులు జి నాగేంద్ర ఆర్ (కొత్తపల్లి) ,జి అకులప్ప (కొండాపురం), ప్రధాన కార్యదర్శి చిన్న అక్కులప్ప (రామగిరి), ప్రచార కార్యదర్శి జి కృష్ణప్ప (కేజీ కుంట) ,కోశాధికారి జి గోవర్ధన్ (తిమ్మాపురం), కార్యదర్శులు గెద్ది నారాయణ (గరిమేకలపల్లి), జి నరేష్ (కంచికుంట) ,ఎర్ర ఒబాయన (గంతిమర్రి), జి నాగేంద్ర (పేరూరు ),నరసింహామూర్తి (సిద్ధకుంటపల్లి) ఈ సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా భారత ప్రధాని జన్మదిన వేడుకలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : భారత ప్రధాని విశ్వ గురువు నరేంద్ర మోడీ జన్మదినం వేడుకలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరి గింది. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, వడల చంద్రారెడ్డి పూల గంగాధర్ చేతుల మీదుగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు అందజేశారు. తనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్ మాజీ యంపిపి విద్య ధరణి, మాజీ సర్పంచ్ నరేష్, అస్వర్థ రెడ్డి, కక్కల రఘు బీర వేణు, జయరాం, గిరిధర్ గౌడ్, అజ్మతుల్లా, గోపాల్ రెడ్డి, చంద్ భాష జనసేన మండల అధ్యక్షులు సంతోష్, సురేష్,బీజేపీ నాయకులు వెంకట చలం, శంకర, హరీష్, కుర్ర ఆంజనేయులు, అశోక్ నరేష్, రామాంజినమ్మ, లక్ష్మీదేవి, ముంతాజ్, లక్ష్మి, శాంతా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థనారి స్వశక్త్ పరివార్ అభియాన్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి జి అలేఖ్య ఆధ్వర్యంలో బుధవారం స్వస్థ నార్ స్వశక్ పరిబార్ అభియాన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు. కూటమి నేతలు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభోత్సవం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నేటి నుండి అక్టోబర్ రెండు వరకు ప్రతి గ్రామ స్థాయిలో మహిళ ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నారు, పలు సమస్యలపై ఆరోగ్య సిబ్బంది సంప్రదించి సూచనలు పొందాలన్నారు. ఈ ఓ రామ కృష్ణ, సర్పంచ్ పంచ రత్నమ్మ, సిడిపిఓ వెంకటలక్ష్మమ్మ, వైద్యాధికారిణి కల్పనా రెడ్డి, సిహెచ్ఓ రామ చంద్రారెడ్డి, సూపర్వైజర్ జయ మ్మ, భాజపా జిల్లా సభ్యుడు ఇంతియాజ్, సీనియర్ సభ్యులు ఆంజనేయులు, రఘునాథ్ రెడ్డి, సూపర్వైజర్ సుధా కర్, రెడ్డమ్మ, ఏఎన్ఎంలు, టీవీ సూపర్వైజర్లు విజయ్, అక్కమ్మ, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ బార్బర్స్ డే

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ప్రపంచ బార్బర్ డే పురస్కరించుకొని బుధవారం కదిరి పట్టణంలోని నాయి బ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు హరి ప్రసాద్, రమణ, శ్రీరాములు, కేఎం ముని కుమార్, కృష్ణ, శివ శంకర్, రామాంజనేయులు, శివగంగ ప్రసాద్, శ్రీనివాసులు, సుధాకర్, వినయ్, మోహన్, జగదీష్, శివ పాల్గొన్నారు.

## 19లోపు వాహన మిత్ర రిజిస్ట్రేషన్ చేయించుకోండి



అగళి మేజర్ న్యూస్: మండలంలోని ఆటో డ్రైవర్లు ఈనెల 19వ తేదీ శుక్రవారం రోజు లోపు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వాహన మిత్ర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండాలని,హౌస్ ఓల్డ్ మ్యాపింగ్ లో మీ పేరు ఉండాలని,రిజిస్ట్రేషన్ కార్డు, ఫిట్నెస్ సర్టిఫికెట్, ఆధార్ కార్డుకు ఆర్సి అనుసంధానం అయ్యి ఉండాలని,వీటన్నిటినీ జిరాక్స్ కాపీలతో ఆయా గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.నేడు, రేపు రెండు రోజులు మాత్రమే అవకాశం ఉందని ఆటో డ్రైవర్లు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



పరిగి మేజర్ న్యూస్‌బీ మండల కేంద్రంలో బుధవారం దివ్య చారిటబుల్ ట్రస్ట్ ,బిజెపి నాయకులు పరిగి వేణు గోపాలరావు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు నరసింహ మూర్తి సమక్షంలో మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్రం పొందిన తర్వాత జన్మించిన మొదటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించారు.మండలంలో కొంతమంది బిజెపిలోకి చేరారు గర్భిణీలకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఎంపీ యూపీ స్కూల్లో మోది జన్మదిన సందర్భంగా చెట్లు నాటారు అదేవిధంగా కోడిగేనహళ్లి బ్లైండ్ స్కూల్లో విద్యార్థుల మధ్యలో కేక్ కట్ చేసి విద్యార్థుల పంచిపెట్టారు అనంతరం పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదిన కేక్ కట్ చేయడం నా అదృష్టం.ప్రజల కోసం నిరంతరం కృషి చేసే ప్రధాని దొరకడం అదృష్టమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కన్వీనర్ గోవింద్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఎమ్మార్వో హసీనా సుల్తానా హెల్త్ అడిషనల్ అధికారి అనిల్ స్వరూప రెడ్డి నవీన మండలంలోని ప్రజలు పాల్గొన్నారు.

## సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎల్‌డిఓ

కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండలంలోని ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం కదిరి డి ఎల్ డి వో వెంకటరత్నం పరిశీలించడం జరిగింది. జిల్లా డిప్యూటీ సీఈవో ఆదేశాల మేరకు తనిఖీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ కూడా ప్రతిరోజు జరగాలని, క్లాప్ మిత్రులకు, పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు. ఐవిఆర్ ఎస్ కాల్స్ పై గ్రామ ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో భారతమాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాని 75 వ జన్మదినం సందర్భంగా పుట్టినరోజు వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా పెద్ద ఎత్తున హనుమాన్ దేవాలయంలో నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ కూడలి లో కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం పండ్లు, స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ నాయకుడు మన భరతమాత ముద్దుబిడ్డ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప మహనీయుడని ప్రపంచంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా మన భారతదేశం వైపు చూసేలా ఆదేశ సమస్యను పరిష్కరించమని కోరే స్థాయికి నరేంద్ర మోడీ ఎదిగారని, బిజెపి బలోపేతానికి ప్రతి వ్యక్తి ఒక సైనికుడిలా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు కొండమరాజు, బాలగంగాధర్, ధనుంజయ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు సునీల్ వైట్ల, ఎల్ వి రమేష్ బాబు జిల్లా కోశాధికారి సురేంద్రబాబు జిల్లా కార్యదర్శి కుసుమ జయరాం బీజేపీ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సోకే రామాంజనేయులు, గాయత్రి యాదవ్ పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి గంగిశెట్టి పట్టణ ప్రధాన కార్యదర్శులు నారాయణ, లక్ష్మీనారాయణ నాయక్, కుమార్, రామాంజినాయక్ భరత్ , మధుసూదన్ సత్యమైయ్యా జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన



**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధి లోని పట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ పై వైద్యాధికారి వినోద్ కుమార్ ఆధ్వ ర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ఈనెల 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వాలు స్త్రీల ఆరోగ్య సమస్యలను గుర్తించి, వైద్య పరీక్షలు నిర్వహించి వారి యొక్క ఆరోగ్య సమస్యలను తక్షణం అత్యున్నత మైన వైద్య సేవలు అందించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు లక్ష్మీపతి నాయక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్త్రీల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిశోధన నిర్ధారణ చేసుకొని వైద్య సేవలు తీసు కోవాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమం ప్రతిరోజు గ్రామ పంచాయతీ హెల్త్ క్లినిక్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదా అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు సురేష్ బాబు, చంద్రశేఖర్, సిహెచ్ఓ లక్ష్మీదేవమ్మ ,సూపర్వైజర్లు విజయ్ శేఖర్ రావు, పద్మజ, హెల్త్ అసిస్టెంట్ లు సురేంద్ర నాయక్, ప్రభాకర్ రెడ్డి, మున్నా, టీబి యూనిట్ శ్రీనివాసులు, ఆరోగ్య మిత్ర సుశీలమ్మ, సి హెచ్ వో లు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక రైతు సేవా కేంద్రం, కురుమామిడి రైతు సేవా కేంద్రాలలో బుధవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ బాబు రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాండ్లపెంట రైతు సేవా కేంద్రానికి 9 టన్నులు, కురు మామిడి రైతు సేవ కేంద్రానికి 3.6 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ని తహశీల్దార్ బాబురావు, వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి,అక్రమ్బాషా , దొనికొండ ఆనంద్, సికిందర్, ఉమర్ అలీ, ఐ టీడీపీ పవన్, యూనస్, ఆంజనేయులు నాయక్, వెంకటేష్ నాయక్, వ్యవసాయ శాఖ సిబ్బంది రాజేష్, ఫిరోజ్, ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## దేశం కోసం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షలను నెరవేరుద్దాం



నల్లమాడ, మేజర్ న్యూస్ : భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశం కోసం చేస్తున్న కృషిని ఆకాంక్షిస్తూ మండల కేంద్రంలోని శ్రీరామ దేవాలయం లో బిజెపి నాయకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సంబరాలు చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పబ్బితి రవీంద్రనాథ్ గుప్త, సోమగుట్ట హనుమంత్ రెడ్డి, తెదేపా నాయకులు బుట్టి నాగభూషణం నాయుడు, గ్రామ పెద్దలు వాసుదేవ గుప్త ,గోవింద్ రెడ్డి, అంజినప్ప, తెదేపా బిజెపి నాయకులు, పాపారాయుడు, ఓంకార్ రెడ్డి, రమేష్ బాబు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు జైన్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



కదిరి, మేజర్ న్యూస్ : ఇటీవల జరుగుతున్న 69 వ జిల్లా స్కూల్ గేమ్స్,టోర్నమెంట్స్ లక్షన్ అనంతపురం ఆర్డిటి గ్రౌండ్ లో జరిగాయి. ఈ పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో జైన్ పాఠశాల విద్యార్థులు అండర్ 17 కరాటే, ఫుట్బాల్ పోటీలలో వారి ప్రతిభను కనపరిచి జిల్లా స్థాయిలో ఎంపికయ్యారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలో కరాటే అండర్ 17 -74 కేజీల విభాగంలో రబ్బన్,-82 కేజీల విభాగంలో రెహాన్, అండర్ 17 ఫుట్బాల్ విభాగంలో అనస్ పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర, ఉప ప్రధానోపాధ్యాయులు ఫరూక్ బాషా, సి.ఓ.ఓ సాగర్ అధ్యాపక బృందం,కరాటే మాస్టర్ షాకీర్, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాద్రి అభినందనలు తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**– నిత్యం మద్యం మత్తులో తూగుతున్న బయటి వ్యక్తులు – చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**– చీకటి పడితే మద్యం ధూమపానం, అసాంఘిక కార్యకలాపాలకు నిలయం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాల నిలయం కొనసాగుతోంది. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు పర్యవేక్షణను గాడికి వదిలేసి తమ ఎసి గదులను వదలక ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో కనీస సమాచారం కూడా వారికి లేకుండా పోతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓ వ్యక్తి పట్టపగలు పూటుగా మద్యం సేవించి ఇలా రహదారికి అడ్డంగా పడుకున్నాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి చర్యలు రోజుకొక భాగంగా మారిపోయాయి. చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలు ఇక్కడ నిత్య కృత్యంగా మారాయి. మద్యం సేవకులకు నిలయంగా, ధూమపానం చేసే వారికి ఏదో కేంద్రం



గా మారిపోయింది. అదేవిధంగా ఇతర అసాంఘిక కార్యకలాపాలు కూడా పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్నా, వాటిని కట్టడి చేసే వారే కరువయ్యారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా గాలికి వదిలేసారు. ఎటు చూసినా ఆసుపత్రి ప్రాంగణంలో మద్యం మత్తులో తూగుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. పొద్దు పొద్దున్నే మద్యం సేవించి ఆసుపత్రి ప్రాంగణంలో సేద తీరుతున్న వారి సంఖ్య గణనీయంగా మారింది. వాటిని కట్టడి చేయాల్సిన అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఎవరు పట్టించుకోకపోవడంతోనే ఇలాంటి దౌర్భాగ్యం గా మారిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అధికారం చలాయించే ఫోటోలకు ఫోజులిచ్చే అధికారులు పెద్ద ఎత్తున ఉన్న ఆసుపత్రి పరిధిలో నిత్యం ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉంటూ పర్యవేక్షించాల్సిన కనీస బాధ్యతను కూడా వారు పూర్తిగా మరచిపోయారు. ఆసుపత్రి అంటేనే అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి నిదర్శనమైన వారిని ఆసుపత్రి నుంచి వెళ్లగొట్టాలని కోరుతున్నారు.

# బీసీలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లాస్థాయి విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలలో ఎంపీ అంబికా, జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ**

**– ఆకట్టుకున్న బీసీ బాలికల హాస్టల్ విద్యార్థినుల నృత్యప్రదర్శన**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బీసీల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ సూచించారు. ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్త విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం ఉదయం స్థానిక అనంతపురం నగరం పాతూరులో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రముఖ న్యాయవాది గురు ప్రసాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, వీర శైవ లింగాయత్ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ స్వప్న, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, పద్మశాలీయుల కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మినరసింహులు డిఆర్ఓ మలోలా, ఆలయ చైర్మన్ మౌళి ఆచారి తదితరులు పాల్గొన్నారు. తొలుత విరాట విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సభలో ఎంపి అంబికా



లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సకల సృష్టికి మూల కారణమైన దేవశిల్పి విశ్వకర్మభగవానుని జయంతి వేడుకలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాక్రమంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం సాంప్రదాయ కళాకారులకు ఎంతగానోఉపయోగ పడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎంపి తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ తెలుగు సంస్కృతిలో విశ్వకర్మ ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా దేవతల మందిరాలు, యజ్ఞ వేదికలు, రథాలు,మండపాల నిర్మాణాలు లాంటి అనేక పనులు చేసి విశ్వకర్మ భావితరాలకు ఆదర్శంగా నిలిచారని జెడ్పీ చైర్మన్



పేర్కొన్నారు. అనంతరం బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థి నీల సాంప్రదాయ నృత్య రూపకం ఆహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి , బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ, బాలకొండయ్య, అర్బన్ తహశీల్దార్ హరిప్రసాద్,ఏబీసీడబ్ల్యూవోలు సుబాషిణి, రంగమ్మ, గంగాద్రి,బీసీ వార్డెన్ల అసోసియేషన్ జిల్లా నాయకులు, వార్డెన్లు, విశ్వబ్రహ్మణ సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఎదగాలి

**– టేకులోడు మహాత్మ జ్యోతిబాపూలే ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం చిలమత్తూరు మండలం లోని టేకులోడు గ్రామం లోని మహాత్మా జ్యోతిబా పూలే ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో తరగతి గదులను, తాగునీటి సౌకర్యం, స్నానపు గదులు, మరుగుదొడ్లను, వంటశాలను, వండిన ఆహార పదార్థాలను, విద్యార్థుల భోజనపు గదిని, పాఠశాల ఆవరణం, మైదానాలను కలియతిరిగి పాఠశాలలో గల సౌకర్యాలను పరిశీ లించారు. ఈ సంద ర్భంగా పాఠశాలల్లోని విద్యా బోధన పై విద్యార్థులతో ముఖాముఖి కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల తో సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సదరు కళాశాల స్వచ్ఛ ఆంధ్రకు నామినేట్ చేయబడిందని... పారిశుద్ధ్యాన్ని పక్కాగా అమలు పరచాలని... కళాశాల తరగతి గదులు, ఆవరణ, వంట గదులు, బాత్రూములు, టాయిలెట్లు,



కళాశాల పరిసరాలన్నింటిలో మరింత మెరుగైన పారిశుద్ధ్యాన్ని అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## రక్తదాన శిబిరం

అనంతపురం, మేజర్ న్యూస్ : "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభ యాన్ "కార్యక్రమం లో భాగంగా అనంత పురంలోని జేఎన్ టీయు,యన్ఎస్ఎస్



యూనిట్ ఆధ్వర్యం లో క్యాంపస్ డిస్పెన్సరీ సెంటర్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బీ దేవి ప్రారంభించారు , ఈ శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ సహకారం తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డి సి హెచ్ ఎస్ డా డేవిడ్ సెల్వం రాజు ,డాక్టర్ అనుపమ జేమ్స్, ప్రొఫెసర్ మమత , డా శ్రీనివాస రెడ్డి డెమో త్యాగరాజ్ , రమణ , పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం

– వీక్షించిన బిజెపి నాయకులు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణం కొత్తపేట పట్టణ ఆరోగ్య కేంద్రం లో భారతీయ జనతా పార్టీ నాయకులు, మహిళా లబ్ధిదారులతో కలిసి స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించడం గొప్ప విషయం అని అన్నారు. దేశంలో మహిళల కోసం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిన నరేంద్ర మోడీ మరో అద్భుతమైన కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు సంబంధించిన అనేక రకాల ఆరోగ్య పరీక్షలు మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందుతాయి అన్నారు. ఆరోగ్యకరమైన కుటుంబాలను,బలమైన సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు, కార్యకర్తలకు అందచేశారు.అనంతరం సాయిబాబా దేవాలయం లో ప్రధాని నరేంద్ర మోడీ,మంత్రివర్యులు సత్యకుమార్ గారి పేరున పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జింకా ప్రవీణ్ మల్లికార్జున, చంద్రమౌళి, బండ్లపల్లి రాజా, రవికుమార్, మిర్యాల అంజి, మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్, సుద్దాల అంజి, నబీరసూల్ ,నాగ ప్రదీప్,గంజి రాజు, నాగలక్ష్మి, శారదమ్మ,మంజులా బాయి, గంగులమ్మ, విజయలక్ష్మి,ఈశ్వర్ నాయక్, చెన్నా ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో నరేంద్ర సేవలు అభినందనీయం

అందరికీ ఆదర్శం ఎంపీడీఓ నరేంద్ర
పదోన్నతిపై బదిలీ వెళ్తున్న ఎంపీడీవోకు ఆత్మీయ ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల ఎంపీడీవో నరేంద్ర కుమార్ డి ఎల్ డి ఓ గా డోన్ కు పదోన్నతి పై బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో నరేంద్ర కుమార్ కు ఆత్మీయ సన్మాన సభను తహసిల్దార్ మారుతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ తహసిల్దార్ మారుతి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద మండలమైన గోరంట్ల ఎంపీడీవో నరేంద్ర కుమార్ ఆదర్శ వంతంగా సేవలు అందించారని, ప్రతి ఒక్క అధికారితో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలు వింటూ, వాటికి వీలైనంత త్వరలో పరిష్కారం చూపేవారని, ప్రతి ఒక్క రాజకీయ నాయకుడితో సోదర భావంతో మెలిగేవారని, ఇలాంటి అధికారికి పదోన్నతి రావడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ఎంపీడీఓ నరేంద్ర మాట్లాడుతూ గోరంట్ల మండలంలో అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మీడియా ప్రతినిధుల సహకారం మరువ లేనిదన్నారు. అనంతరం మండలంలోని అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, వైసీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, స్నేహితులు ఘనంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, జనసేన సంతోష్ కుమార్, ఎంపీపీ ప్రమీల మూర్తి, వైస్ ఎంపీపీ రామలక్ష్మి సత్య నారాయణ, తహసీల్దార్ మారుతి, సీఐ బోయ శేఖర్, మండల టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిడిమామిడి, సహకార సంఘం చైర్ పర్సన్ చండమూరి గోపాల్ రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, రవిమోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, అర్బన్ బ్యాంక్ మోహన్ బాబు, కురుబ మహేంద్ర, మామిడి కాయల హరి ప్రసాద్, రోహిత్, సుబహాన్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి పాల సముద్రం నరసింహులు, సర్పంచులు శ్రీరాములు, ఆంజనేయులు, అశ్వర్థ రెడ్డి, లక్ష్మీ నర్సు, వీఆర్వోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ... సశక్త్ పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మెల్యే సురేంద్ర బాబు స్వగృహంలో వైద్య ఆరోగ్య అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభినయ పోస్టర్లను వైద్యాధికారులతో కలిసి ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలు అనారోగ్యాలతో ఇబ్బంది పడకూడదని, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వైద్య శాఖ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలుగా తీర్చిదిద్దడం కోసం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే శిబిరాలను నేటి నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్నారు. పోస్టర్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారుల్లో పోషణ పెంచేందుకు మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, వైద్యులు డాక్టర్ రాజేష్ కుమార్ ఎమ్మెల్యేకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంత బాబు, డి ఎస్ పి రవి బాబు, మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ్, డివిజన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేష్, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీప్రసన్న, సూపర్వైజర్ లక్ష్మీదేవి, బ్రహ్మసముద్రం జడ్పిటిసి ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన దేవ శిల్పి అయిన విశ్వకర్మ ఎంతో గొప్ప శిల్పి అని ప్రిన్సిపల్ డి జె బి రవీంద్ర కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ప్రజలందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుపుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ పరమాత్ముడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని, వివిధ దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేసిన విశ్వకర్మ దివ్య వస్త్రంగిగా భావిస్తున్నట్లు చరిత్ర ద్వారా తెలుస్తుందని గుర్తు చేశారు. అనంతరం విశ్వకర్మ చిత్రపటాన్ని శిక్షణార్థులతో కలిసి పట్టణంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ సిబ్బంది తిరుపతయ్య, దుర్గాప్రసాద్, రవికుమార్, విజయ్ కుమార్, శ్రీనివాసులు, రామాంజనేయులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం, తాడిమర్రి పిహెచ్సి లో బుధవారం "స్వస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ , బిజెపి నియోజక వర్గ బాధ్యుడు గంగలకుంట గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 75వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు అనేక అభియాన్లు జరుగుతున్నాయని తెలిపారు. వాటిలో భాగంగానే మహిళల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ ను మధ్యప్రదేశ్‌లో ప్రారంభించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు హరిత , వైద్య సిబ్బంది, హర్షవర్ధన్ ,జానకిరామ్ , బిల్లే చంద్ర మోహన్ ,గంగాధర్ , కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## చిల్లకొండయ్యపల్లిలో పోషణ్ మాసోత్సవ్



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ పోషణ్ మాసోత్సవ్ (పోషణ మాసోత్సవం) ఇసి డియస్ సూపర్ వైజర్ లలితమ్మ , మండల వైద్యదికారి హరిత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహార లోపం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. ఇళ్లలో లభించే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలతో సమతుల్య ఆహారం ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. అనంతరం, అంగన్‌వాడీ పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ కార్యక్రమం ప్రజలందరికీ చేరువ కావాలి. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రజలకు పోషకాహారంపై అవగాహన పెరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి, అందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బాలమ్మ , ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు .

## సర్వసభ్య సమావేశం... అంతంత మాత్రమే!!


సర్వసభ్య సమావేశపు నేమ్ బోర్డు కూడా వేయని అధికారులు



కంబదూరు, మేజర్ న్యూస్ : సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కొరకు ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు నిధులను విడుదల చేసిన అధికారులు మాత్రం సర్వసభ్య సమావేశంలో కార్యక్రమం బ్యానర్ కూడా వేయకుండా నిర్వహించకుండా కార్యక్రమం చేయడం మండలంలో ఏమి అభివృద్ధి జరుగుతుందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ లక్ష్మీదేవి, తహసిల్దార్ బాలకిషన్, ఏవో తిప్పయ్య అధికారులు పాల్గొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖ అధికారులు మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ అధికారులు వారి వారి శాఖల నుంచి అభివృద్ధి పనుల గురించి ఇన్చార్జ్ ఎంపీడీవో కి ప్రతి గ్రామంలోనూ రోడ్లు నీరు సదుపాయాలు కరెంటు సమస్యలు హౌసింగ్ గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో అంగన్వాడి భవన్లో అలాగే వర్షాభావతులకు తదితర విషయాలపై తెలియజేశారు. ఆర్టీసీ శాఖ లో శ్రీ శక్తి గురించి ఆర్టీసీ శాఖ ఎంపీడీవోకి తెలియజేశారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ల గురించి 270 కిలో మీటర్ల సర్వే చేసి ప్రతిపాదన చేశామన్నారు. సర్వసభ్య సమావేశంలో అతి తక్కువ అధికారులతో నిర్వహించి ఈ సర్వసభ్య సమావేశం జరిపారు.

## మారెమ్మ జాతర

-స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండల పరిధిలోని బుధవారం ములకలేడు గ్రామంలో జరుగుతున్న మారెమ్మ జాతరకు మండల పార్టీ అధ్యక్షుడు టీఆర్ తిప్పేస్వామి, ఎంపీటీసీ జివిల్ లింగప్ప, మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, నరసింహమూర్తి, గ్రామ టీడీపీ నాయకులు, ఆహ్వానం మేరకు మండల టీడీపీ నాయకులతో కలిసి మారెమ్మ జాతరలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించి వారు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు.

# పోషకాహార ఆవశ్యకతపై గర్భవతులకు అవగాహన

**రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు పోషక విలువలతో కూడిన పోషకాహారాన్ని తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి , మహిళల ఆరోగ్య రక్షణ, తల్లి శిశు ఆరోగ్యం, సంక్రమిత వ్యాధులు, మానసిక ఆరోగ్యం, పోషకాహార సేవలపై మహిళలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి 79 మంది మహిళలకు వైద్య సేవలు అందించారు. రక్తహీనత, పోషకాహార లోపం, జీవనశైలి సంబంధిత వ్యాధులు, అసంకల్మిత వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బు, క్యాన్సర్ తదితర వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే ప్రత్యేక వైద్య



శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వస్థనారి - సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేఖర్, హెల్త్ అసిస్టెంట్ రమేష్, సి హెచ్ ఓ లు భవాని, భారతి, హిమబిందు, హెబ్సిబా, ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్తాచెదారంతో నిండి ఉన్న పాత పోలీస్ స్టేషన్

కనేకల్లు, మేజర్ న్యూస్ : ఒకప్పుడు నిండు జనాలతో కిటికీటలాడే పోలీస్ స్టేషన్ నేడు పోలీస్ స్టేషన్ నేడు చెత్తా చెదారంతో పాడుబడి పోయింది. ఈ పోలీస్ స్టేషన్ ను ఒక చెత్త చెదారానికి నిలయంగా మారింది. మండల కేంద్రం నడి మధ్యలో ఉన్న పాత పోలీస్ స్టేషన్ చెత్త చెదారంతో నిండిపోయింది. దీనిలో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఎంతో విలువైన ఈ పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించుకునేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఊడేగోళం రోడ్డుకు నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించిన తర్వాత స్థానికుల అభ్యర్థన మేరకు యధావిధిగా ఇద్దరు కానిస్టేబుల్ పెట్టీ కొద్ది రోజులు పోలీస్ స్టేషన్ ని నడిపారు. తర్వాత వదిలివేయడంతో యధావిధిగా పోలీస్ స్టేషన్ మూతపడింది. అధికారులు ఇకనైనా దీనిపైన స్పందించి వేరే ప్రభుత్వ ఇతర వాటి పనులకు ఉపయోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# రక్త దానం చేయండి - పేదలకు సహాయపడండి

**రక్తదానం చేసిన గుంతకల్లు టూ టౌన్ సిఐ మస్తాన్, జనవిజ్ఞాన వేదిక హరిప్రసాద్ యాదవ్**

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల బ్లడ్ బ్యాంక్ నందు స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే ను పురస్కరించుకొని జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరానికి విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని ప్రసవ సమయాల్లో రోడ్డు యాక్సిడెంట్లు ఆపరేషన్ల సమయాల్లో విపరీతమైన రక్తస్రావం జరిగినప్పుడు రోగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు దాత ఇచ్చే రక్తం వారికి ప్రాణం పోసే సంజీవి ల ఉపయోగపడుతుందని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు మొదలుకొని 60 సంవత్సరాల వయసు వరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ మస్తాన్, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర




కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్, అమ్మ దీవెన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేస్త్రి దొడ్డప్ప, పెథాలజిస్ట్ డాక్టర్ ప్రజ్ఞ పవిత్ర సాయి, మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్లు సత్య ఉమా, సంఘ సేవకులు లక్ష్మీ ప్రసాద్, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటిని కాపాడుకుందాం

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో సేవ్ ఆర్డిటి కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు, గ్రూప్ లీడర్లు, నెట్ వర్క్ లీడర్లు, సిడిసి మెంబర్లు, సంఘం ఉపాధ్యాయులు, సేవ్ ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం వెంటే రెన్యువల్ చేయాలని నినాదంతో ర్యాలీ చేపట్టారు. ఎంతో మంది పేద ప్రజలు, విద్య ఆరోగ్య, వైద్యపరంగా ఆర్డిటి నుండి లబ్ధి పొందుతున్నారని, అలాంటి సేవలు లేకుండా ఎఫ్ సి ఆర్ ఏ నిలుపుదల చేయడం చాలా బాధాకరం అని నినాదాలు చేస్తూ అంబేద్కర్ కూడలి నుండి ఊరేగింపుగా మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ మెంబర్ పద్మావతి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యెర్రగుంట గ్రామం నుండి పెద్ద ఎత్తున సిడిసి మెంబర్లు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు అడ్డుకుంటాం

**-వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ప్రజాధనం, ప్రభుత్వ ఆస్తులను నిలువు దోపిడీ చేయడం కోసమే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) మోడల్ పేరుతో ప్రభుత్వం భారీ స్కాంకు తెరతీస్తోందని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో యువజన, విద్యార్థి విభాగం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందించడంతో పాటు విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలు పెంచడమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 17 కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పీపీపీ పేరుతో మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తోందని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 19వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'చలో మెడికల్ కాలేజి' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాన్ని వైసీపీ యువజన, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పరిశీలించనున్నట్లు చెప్పారు. పెనుకొండలో జరిగే కార్యక్రమానికి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా హాజరవుతారని.. యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైద్య విద్యను పేదలకు



దూరం చేసే కుట్ర జరుగుతోందని సాకే చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వ తీరును రాజకీయాలకు అతీతంగా అందరూ వ్యతిరేకించాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 19వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'ఛలో మెడికల్ కాలేజి' కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి యువజన, విద్యార్థి విభాగం నాయకులంతా పెనుకొండలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల భవనాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా హాజరవుతారని.. యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. మీడియా సమావేశంలో యువజన విభాగం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి లింగారెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్రరెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త, నగర ఉపాధ్యక్షుడు ఉదయ్, రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రమిత వ్యాధులతో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సర్పంచ్ వన్నూరమ్మ**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ యెర్రగుంటలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్య క్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు యెర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శిభిరం ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధులుగా స్థానిక సర్పంచ్ వన్నూరమ్మ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వన్నురమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ శిభిరంలో అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ టెస్ట్ లు చేశారు.ఆరోగ్య పరీక్షలు బీపీ, షుగర్ టెస్టు ఆసుపత్రి సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లీశ్వరి,డాక్టర్ సౌందర్య, ఎం పి హెచ్ ఈ ఓ తిరుపాల్ నాయక్, మురళీకృష్ణ, నర్సులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# రిటైర్డ్ వ్యవసాయ శాఖ అధికారిని కలసిన తలారి రంగయ్య

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : సుదీర్ఘ కాలం వ్యవసాయ శాఖలో పని చేసి రిటైరైన కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన సి వీరయ్య చౌదరితో కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య బుధవారం కలసి పలు విషయాలను చర్చించారు. వీరయ్య చౌదరి ఆహ్వానం మేరకు పట్టణంలోని ఆయన నివాసానికి తలారి రంగయ్య వెళ్ళారు. రైతు సమస్యలు, నీటిపారుదల రంగ దుస్థితి, అధోగతి పాలైన వ్యవసాయ రంగం మీద తమ అభిప్రాయాలను చర్చించారు.



# జనసేన ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం రాఘవేంద్ర కాలనీ, జగనన్న కాలనీ, చిన్న వేపమాను వీధి యందు బుధవారం జనసేన పార్టీ మండల కన్వీనర్ సునీల్ కుమార్ రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్తగా రూపొందించిన స్మార్ట్ కార్డులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావచ్చని ఆయన అన్నారు. జనసేన మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక దృష్టి సారించి ఈ స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జాకీర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గుండ్లశివ, మదుఆచారి, నాగభూషణం, రాజేష్, జనసైనికులు పాల్గొన్నారు.





# ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టాలి

## –ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాబోయే శీతాకాల సమావేశాల్లోనే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు ప్రవేశపెట్టి. చట్టం చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఎన్జీవో హోమ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ( 5) ఏదైతే ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు అన్ని విద్యాసంస్థలతో పాటు ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా రిజర్వేషన్ కల్పించిందో అమలు చేయడానికి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గత వారం రోజుల క్రితమే సిఫార్సు చేసిందన్నారు. కమిటి లెక్కల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యాపరంగా,సామాజికంగా వెనుకబడిన ఎస్సీ కులానికి చెందిన వాళ్లు కేవలం 0.89 శాతం, షెడ్యూల్ తెగలకు కు చెందిన వాళ్లు 0. 53 శాతం, ఓబీసీ కులాలకు చెందిన వారు 11.16% మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారని తేల్చిందన్నారు. దేశంలో ఓవైపు ప్రవేటు విద్యాసంస్థలను విపరీతంగా పెరుగుతున్న వాటిలో చేరే ఎస్సీ, ఎస్టీ బీసీలు మాత్రం రిజర్వేషన్ లేకపోవడం వల్ల, ఆర్థిక స్తోమత లేకుండా పోవడం వల్ల వాటిలో చేరలేకపోతున్నారన్నారు. 2008 వ సంవత్సరంలో సుప్రీంకోర్టు కూడా అంశంపై అనుకూలంగా తీర్పు ఇచ్చి 11 సంవత్సరాలు గడిచిన ప్రస్తుత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటి కోశాధికారి సోమశేఖర్, సభ్యులు సూగప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ కోశాధికారి సోమశేఖర్, సభ్యులు సుగప్ప, జిల్లా సలహాదారులు బిఎస్ సుబ్బన్న పాల్గొన్నారు.

# దారుణ హత్యలో ఐదుగురు నిందితుల అరెస్టు

అనంతపురం క్రైమ్ మెజర్ న్యూస్ : అనంతపురం నగరంలో మూడు రోజుల క్రితం వివాహేతర సంబంధం ప్రధాన హత్యకు దారి తీసింది... బుక్కరాయసముద్రం మండలం పొడరాళ్లకు చెందిన చిన్న పెద్దన్న దారుణ హత్యకు గురయ్యారు. అనంతపురం వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. లోతుగా దర్యాప్తు చేసిన సీఐ వెంకటేశ్వర్లు నేడు 5 మందిని అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించినట్లు తెలియజేశారు. పొదరాలకు చెందిన పెద్దన్న కోళ్ల వాహనం డ్రైవర్ గా పని చేస్తున్నాడు. రాణి నగర్ లో ఉంటున్న అంజనమ్మతో మూడేళ్ళుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. సుమారు ఐదు రోజుల కిందట ఇద్దరికీ వాగ్వాదం జరిగింది. అయితే శనివారం సాయంత్రం బుక్కరాయ సంవత్సరం పొడరాల నుంచి రాణి నగర్ కు వచ్చాడు. ఆదివారం ఉదయం హత్యకు గురయ్యాడు. అంజనమ్మ,ఆమె కుమారుడు రమేష్ ఈ హత్య చేసినట్లు మృతుడి పెద్ద కొడుకు గోపాల్ అనంతపురం వన్ టౌన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేసి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వన్టౌన్ సీఐ మీడియా సమావేశంలో తెలియజేశారు.

# నెల రోజులపాటు శిబిరాల్లో వైద్య పరీక్షలు

అగళి మేజర్ న్యూస్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేటి నుంచి అక్టోబర్ 16 వరకు జరిగే శిబిరాల్లో పోషణ మా సోత్సవం కార్యక్రమంలో భాగంగా గర్భవతులు బాలింతలు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, డాక్టర్ శివానంద, జడ్పిటిసి ఉమేష్ లు తెలిపారు. అదేవిధంగా స్వస్థ నారి స శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలోనూ అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తారని కిశోర బాలికలు కు ఆరోగ్య పరీక్షలు,మానసిక వైద్య సేవలు,ఆయుష్ సేవలు, రక్తపోటు,మధుమేహం, నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్ తదితర వాటిని ఈ శిబిరాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున మహిళలు బాలింతలు పిల్లలు ఉన్నవారు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద జెడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ తిప్పేస్వామి ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అంగన్వాడీ కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

## –ఎమ్మెల్యేల కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేత

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరించి...తగిన నిధులను కేటాయించి..పెండింగ్‌లో ఉన్న 50 వేల క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం నగరంలోని అర్బన్, శింగనమల శాసనసభ్యుల కార్యాలయాలకు వెళ్లి సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వి.రామకృష్ణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ జివో నెం. 1214ను జారీ చేయడం వల్ల కార్మికుల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉండిపోయాయన్నారు. తరువాత 2024 ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే భవన సంక్షేమ బోర్డును పునరుద్దరించి.. కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 16 నెలలు కావాస్తున్నా పునరుద్దించలేదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి ముఖ్యమంత్రికి వేల సంఖ్యలో కార్మికుల ద్వారా పోస్టుకార్డులు పంపినట్లు తెలిపారు.



సంక్షేమ బోర్డు బోర్డులో కొత్త సభ్యుల నమోదు సరళతరం చేసి..గుర్తింపు కార్డులు జారీ చేయాలని..పాత కార్డులకు రెన్యువల్ చేయాలన్నారు. గత ప్రభుత్వం బోర్డు నుంచి దారి మళ్లించిన నిధులను బోర్డులో జమ చేయాలని, వెల్ఫేర్ పాలక మండలిలో కార్మిక ప్రతినిధులతో పాటు ఏఐటీయూసీకి స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డోన్ రామాంజినేయులు, ఉపాధ్యక్షులు కె.లక్ష్మన్న,నాయకులు ఉజ్జినప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

## – అక్టోబర్ 2 వరకు వివిధ సేవా కార్యక్రమాలు –తొలిరోజు మెగారక్తదాన శిబిరంలో బిజెపి నేతలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** హంగులు..అర్భాటాలు లేకుండా దేశ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను సమాజ, పేద ప్రజల ప్రయోజనపకార్థంగా వివిధ సేవాకార్యక్రమాల రూపంలో నిర్వహిస్తున్నట్లు బిజెపి అనంతపురము జిల్లా నేతలు పేర్కొన్నారు. తొలిరోజు అనంతపురము నగరంలోని స్థానిక టవర్ కాక్ మోదీ జన్మదినం పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంకు యువత స్వచ్ఛధంగా తరలివచ్చి రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను అలాగే సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు ప్రతిరోజు సేవా కార్యక్రమాలు ఉంటాయని ఒక రోజు మెడికల్ క్యాంపు, స్వచ్ఛభారత్,మొక్కలు నాటే కార్యక్రమం, గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రపంచ దేశాలు దివాలా తీస్తున్న, కొన్ని దేశ అధ్యక్షులను ఆ దేశ ప్రజలు మారుస్తున్న భారతదేశంలో 140 కోట్ల మంది



ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వం కోరుకుంటున్నారని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వ గురువుగా నిలిపే ప్రయత్నంలో నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిరణ్ గౌడ్, రత్నమయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, లలిత్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, జగన్మోహన్, పైల నరసింహయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, పామిశెట్టి నాగరాజు,మారుతి గోవింద్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, మల్లేశ్వరి, చైతన్య, అయ్యన్న, దినేష్ రెడ్డి భీమ్ శేఖర్ యువ మోర్చా నాయకులు సూర్య ప్రకాష్,అజేష్ యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

# చికిత్సకన్నా నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మూఢనమ్మకాలు, పేదరికం నిరక్షరాస్యత, బిడియం, తదితర కారణాలతో వ్యాధి సంక్రమణ దశలో నిర్లక్ష్యం వహించిన తీవ్ర పరిణామాలకు గురికావాల్సి వస్తుం దని, చికిత్స కన్నా నివారణకే ప్రాధాన్యత ఇస్తూ వ్యాధి ప్రారంభ దశలోని సరైన వైద్య సాయం పొందాలని బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిం చిన స్వస్ నారి సక్కత్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ



కల్పన, మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు ఈ కార్య క్రమం ద్వారా వైద్య సిబ్బంది ప్రత్యేక శిబిరాలు, వైద్య పరీక్షలు, వైద్య సా యాన్ని క్షేత్రస్థాయిలో అందించడం జరుగు తుందన్నారు. క్యాన్సర్ రహిత సమాజం కోసం వ్యక్తిగత పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందని మహిళలు ఎదుర్కొని రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల నివారణకు వ్యక్తిగత పరీక్షలు నిర్వహించి, వ్యాధిని గుర్తించడం జరుగుతుందని, అవసరమైన వారికి సూచనలు, నాణ్యమైన మందులు అంది వ్వజం జరుగుతుందన్నారు. పాఠశాలలోని చిన్నారులకు వ్యాధి నివారణ కోసం టీకాలు వేయడం జరిగిందన్నారు. ప్రాణాంతక క్యాన్సర్ నివారణకు ప్రస్తుత ఆధునిక వైద్య పరికరాలు, నాణ్య మైన మందుల వాడ కం వలన నివారించ వచ్చున్నారు. ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించిన అరికట్ట డానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాల వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, క్షయ వంటి వ్యాధుల గుర్తింపు నివారణకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సమాజంలో మారుతున్న జీవనశైలి ఆహార అలవాట్లు అనేక వ్యాధుల బారిన పడడానికి కారణం అవుతోందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం, క్రమశిక్షణ గల జీవన విధానాలను అనుసరించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఒక మహిళ ఆరోగ్యవంతురాలు అయిన వారి కుటుం బం ఆరోగ్యవంతం అవుతుంది అని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి చెంద్రాయుడు, ఈఓఆర్డి దివాకర్ బాబు, సీఐ శివరాముడు, ఎంఈఓ రమణప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రమ్మ, పీహెచ్సీ వైద్యులు శ్వేత, రాజేంద్ర, అంగన్వాడి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" ప్రారంభం

అనంతపురం, మేజర్ న్యూస్: ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం కోసం సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం ప్రారంభోత్సవం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమావేశ భవనంలో జరగగా, ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయశ్రీ, సర్వజన ఆసుపత్రి సూపరింటెంట్ డా.సుబ్రహ్మణ్యం, జిల్లా ఆసుపత్రుల నిర్వహణ అధికారి డా.డేవిడ్ సెల్వంరాజు, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నరసింహులు, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, స్త్రీ సమాజంలో ఒక తల్లిగా, చెల్లిగా, కూతురిగా ఎంతో ముఖ్య భూమిక పోషిస్తూ ఉంటారని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి మహిళని ఆరోగ్య పరంగా వైద్య పరీక్షలు చేయాలని, వాటి ఆధారంగా ఏరకమైన వ్యాధులు ఏ ప్రాంతం లో ఎక్కువగా ఉన్నాయో, ఏ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకొని వాటి ఆధారంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పార్లమెంట్ పరిధిలో ఆసుపత్రులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



ఈ సందర్భంగా డియంహెచ్ఓ డా.ఈబి.దేవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని గ్రామీణ మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, ఆరోగ్య ఉప కేంద్రాలలోనూ, కమ్యూనిటీ ఆసుపత్రులలో, ఏరియా ఆసుపత్రులలో 15 రోజుల పాటు మహిళలకు వైద్య పరీక్షలు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, డిసిహెచ్ఎస్, ఐసిడిసి ప్రాజెక్ట్ డైరక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖలో అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య అవగాహన కోసం ఏర్పాటు చేసిన హెల్త్ ఎగ్జిబిషన్ ను ఎంపీ , అధికారులు సందర్శించి సంతృప్తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి డా.శ్రీనివాసులు, డా.హేమంత్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారి మల్లికార్జున, డా.యుగంధర్, డా.అనుపమ, డా.విష్ణుమూర్తి, డా.శ్రీనివాసరెడ్డి, డా.గంగాధర్ రెడ్డి, డా.సుమన, డెమో త్యాగరాజు, నాగరాజు, గంగాధర్, ఆసుపత్రి ఆర్ఎంఓ డా.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగను విమర్శించే స్థాయి మీది కాదు

నల్లమాడ, మేజర్ న్యూస్ :మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ జోనల్ కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు విష ప్రచారాలను మానుకోవాలని నల్లమాడలో వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నాయకులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోరకల రమణ, యూత్ నాగార్జున రెడ్డి తదితరులు మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ జోనల్ కార్యదర్శి గా ఉంటూ..వార్డు మెంబర్ కు ఎక్కువ.. ఓటరుకు తక్కువగా ఉన్నావంటూ ఎద్దేవా చేశారు. కదిరి, పుట్టపర్తి నియోజక వర్గాల్లో ఎల్ఐసిల పేరుతో ఎంతో మందికి మోసం చేసిన చరిత్ర నీదంటూ విమర్శిం చారు. అలాంటి నీకు మాజీ ముఖ్యమంత్రి విమర్శించే స్థాయి లేదని ఈ విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించారు. మండలంలో నీ స్థాయి గురించి మండల వాసులందరికీ బాగా తెలుసని, ఇటీవల తెలుగుదేశం పార్టీలో జోన్ ఫైవ్ కార్యదర్శి పేరుతో సోషల్ మీడియా వేది కగా విష ప్రచారాలు చేస్తున్నావని, ఈ తగదంటూ నీకు హెచ్చరిస్తున్నామని ఇలాగే కొనసాగితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మండిపడ్డారు. తెలుగుదేశం నాయకులు అధినాయకుడు మెప్పుకోసం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినంత మాత్రాన నీ స్థాయి పెరగదని, అది గుర్తుంచుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి రాష్ట్ర ప్రజలకు మీ నాయకుడు ఏమి చేస్తున్నారు ప్రజల గమనిస్తున్నారని, ఇది తెలుసు కొని మాట్లాడితే మంచిదన్నారు. విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికి



ఉంటుందని కానీ స్థాయిని బట్టి మాట్లాడడం బాగుంటుందన్నారు. ఎన్నో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు పొగడడం, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం వలన నీకు స్థాయి పెరుగుతుంది అంటే మేము కూడా అదే స్థాయి లోనే మీ నాయకుడి పైన నీ పైన కూడా విమర్శలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నల్లమాడ మండలంలో మసక వంకపల్లి గ్రామంలో ఉండి ప్రజలు నీకు ఎంతమంది పలకరిస్తారో .. గ్రామంలోకి వెళ్లి వస్తే మీకే తెలుస్తుంది అన్నారు. ఇప్పటికైనా జోనల్ ఫైవ్ పేరుతో జోకర్ గా వ్యవహరించడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నల్లమాడ మండలం సోషియల్ మీడియా కోఆర్డినేటర్ కృష్ణ వర్ధన్ రెడ్డి, వైస్ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మహేష్ నాయక్, ట్రైల్స్ శీను నాయక్, మాధవరెడ్డి, గంగ్రె చంద్రశేఖర్ రెడ్డి, సోమశేఖర, మధు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన జీవితం : ఎంపీడీవో

## - ఘనంగా రాష్ట్రీయ పోషణ మాసోత్సవం

తనకల్లు, మేజర్ న్యూస్ :సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవిత శైలిని సాగించవచ్చని ఎంపీడీవో రామా నాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొక్కంటి గ్రామంలో బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కౌసల్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రతిష్టాత్మకంగా పోషకాహార లోపాన్ని ఎదుర్కొనడానికి, సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహించడానికి నెలరోజుల పాటు పోషకాహార అవగాహన కార్య క్రమం పెంపొందించడానికి, పోషకాహార భద్రత కార్యక్రమం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అందరికీ చేరువ చేస్తుందన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వై జర్ లక్ష్మీదేవి గర్భి ణులు, బాలింతలు, చిన్నారుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా బాల్య దశ సంరక్షణ, సమతుల ఆహారం, చిన్నారుల



ఆహారపు అలవాట్లు, పురుషుల భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పోషకాహార స్టాల్ పరిశీలించి పోషక విలువలు గల పదార్థాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి డాక్టర్ ధర్మరాజు, హెల్త్ సూపర్వైజర్ సూర్య నారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, జేబీజా, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి, శోభన, గంగ రత్న, పద్మ, లీలా, కమల, శశికళ, ఆయాలు శాంతమ్మ, నిర్మల, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ప్రజలందరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి..

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త నారీ శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.వైద్య శిబిరంలో మహిళలకు రక్తపోటు, మధుమేహం,క్యాన్సర్, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలతో పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజలు ఉప్పు,నూనె, చక్కెర పదార్థాలు తక్కువ స్థాయిలో తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ తేజేశ్విని, డాక్టర్ కృష్ణవేణి మరియు తరిమెల తెలుగుదేశం నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, హనుమంత్ రెడ్డి గారు. వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పందులు అపహరణ.. ఆవేదనలో బాధిత యజమాని



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలం కేంద్రంలోని గంగా సినిమా థియేటర్ సమీపంలో ఉన్న పందల వెంకటయ్య చెందిన 22 పందులు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వెంకటయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రెండున్నర రూ. 2.50 లక్షల విలువచేసే ఎత్తుకెళ్లడంతో వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. పందులు పెంపకం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని ఆయన తెలిపారు. గతంలో సైతం తన పందులను దొంగలు ఎత్తుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారు జామున చినుకులు పడడంతో అప్పటివరకు పందల గూటి పక్కనే పడుకొని ఉన్నానని, వర్షం రావడంతో ఇంటి లోకి వెళ్లి కొంత సమయం తర్వాత బయటకు వచ్చి చూడడం జరిగిందని అప్పటికే గూటికి ఉన్న తలుపులు తెరిచి పందులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. న్యాయం చేయాలని పోలీసులకు వేడుకుం టున్నట్లు తెలిపారు. సీఐ నరేంద్ర రెడ్డి విచారణ నిర్వహించి న్యాయం చేస్తానని తెలిపారని బాధితుడు వెంకటయ్య తెలిపారు తెలిపారు.

## గౌడనహల్లిలో లక్ష్మీ నరసింహాస్వామికి జ్యోతులు..



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి,గ్రామం లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహాస్వామికి గౌడనహళ్లి,ఆమిదాలగొంది హెచ్ఆర్,పాళ్యం టిడిపల్లి,జమ్మానిపల్లి,నేరలకుంట, మొత్తం ఏడు గ్రామాలకు చెందిన ప్రజలు ఆలయానికి విచ్చేసి భక్తి శ్రద్దలతో జ్యోతులను తయారుచేసి స్వామివారికి సమర్పించి మొక్కుబడదు తీర్చుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ , భక్తాదుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఏడు గ్రామాల భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ నడిబొడ్డున భారీ చోరీ

### - సుమారు 11 తులాల బంగారం - నగదు అపహరణ



ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పట్టణ నడిబొడ్డున గల సాయి నగర్ లో జాకీర్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంటిలో దొంగలు తాళాలు పగలగొట్టి బీరువాలోని సుమారు 11 తులాల బంగారు నగలు, నగదు దోచుకుని వెళ్లినట్లు బాధితుడు బుధ వారం గుర్తించారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..జాకీర్ హుస్సేన్ గత కొన్ని నెలల క్రితం బెంగళూ రులోని బంధువుల ఇంటికి వెళ్లాడని, కుమారుడు యూసుఫ్ విధి నిర్వహణలో భాగంగా వేరే చోట నివసిస్తున్నాడు. యూసుఫ్ సోమవారం జొన్నల కొత్తపల్లి లోని తమ బంధువుల ఇంటికి వచ్చి, బుధవారం ముదిగుబ్బలోని స్వగృహానికి వచ్చాడు. ఇంటి తాళాలను పగలగొట్టి బీరువాలోని 11 తులాల బంగారు నగలు, నగదు దోచుకొని వెళ్లినట్లు గుర్తించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ శివరాముడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## సమాజ హితం కోరే నిస్వార్థ సేవకులు పాత్రికేయులు

### - ఆర్యవైశ్య సంఘం నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు నిరోధానికి, సమాజ హితం, సంక్షేమం రక్షణ కోసం నిరంతరం పాటుపడే నిస్వార్థ సేవకులు పాత్రికేయులని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు సూర్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు మహేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్య వైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ప్రజాస్వామ్య మనుగడకు పాటుపడుతున్న నాలుగు వ్యవస్థల్లో పత్రికా వ్యవస్థ ఒకటి గా గుర్తింపు పొందిందని తెలిపారు. సమాచార సేకరణలో ఎన్ని అవరోధాలు, అడ్డంకులు, బెదిరింపులు ఎదురైన వెరవకుండా తాము నమ్మిన సిద్ధాంతానికి పాటుపడి విలేకరులు కృషి చేస్తున్నారని, ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాత్రికే యులను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, యువజన సంఘం అధ్యక్షులకు విలేకరులు కృతజ్ఞతలు తెలిపారు.



## యువకుడు మిస్సింగ్

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో ఇర్ఫాన్ (30) రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయాడు. తల్లి ముంతాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పరిగి ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

## వివాహానికి ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన షేక్ షాజాది, అక్బర్ వలి కుమారుడు షేక్ అన్వర్ బాషా వివాహానికి శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు. నూతన దంపతుల వైవాహిక జీవితం ఆనందంగా సుఖ,సంతోషాలతో ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తరిమెల ఉప సర్పంచ్ పుల్లయ్య,నిదనవాడ పెద్దన్న పాల్గొన్నారు.

## ఐటిఐ నాలుగో విడత ప్రవేశానికి దరఖాస్తు

తాడిపత్రి, మేజర్ న్యూస్: 2025-26 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో నాలుగో విడత మిగిలిన సీట్లకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తాడిపత్రి ప్రభుత్వ ఐటీఐ-కళాశాల ప్రిన్సిపల్ కే. మంతేసులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు . 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు సెప్టెంబరు 27వ తేదీ సా 5గం లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత పత్రాలతో 28వ తేదీ ఐటీఐ కళాశాలలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేయించుకోవాల్సి ఉంటుంది. కౌన్సెలింగ్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 29న ఉ10గం లకు జరుగుతుందని, తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.
**దరఖాస్తు కోర్సులు :-** కోపా, మెకానిక్ డీజిల్, ఫిట్టర్, ఎలక్ట్రిషన్, డ్రాఫ్ట్ మెన్ సివిల్ కోర్సులు లకు వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలి ఐటీఐ కళాశాల కే. మంతేసులు, తాడిపత్రి తెలిపారు.

## మందలించారని ఉరివేసుకుని బాలిక ఆత్మహత్య



రాయదుర్గం , మేజర్ న్యూస్: కుటుంబ సభ్యులు మందలించారని మనస్థాపన గురైన ఆశ (17) అనే బాలిక ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన మండలంలోని మెచ్చిరి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు చిత్రదుర్గం జిల్లా, మొలకాల్మూరు తాలూకా , బొమ్మలింగంపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున , నిర్మల దంపతుల కుమార్తె ఆశ ఇంటర్ మీడియట్ చదువుతోంది. గత పది రోజుల క్రితం రాయదుర్గం మండలం మెచ్చిరి గ్రామానికి చెందిన మేనమామ తిప్పేస్వామి ఇంటికి వచ్చింది. అయితే ఆ బాలిక ఇంట్లో పని చేయకుండా ఉండడంతో మందలించారు. దీంతో మనస్థాపం చెందిన బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాయదుర్గం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సహజ వనరుల సంరక్షణతోనే సుస్థిర గ్రామాభివృద్ధి సాధ్యం..

### - డిపిఓ నాగరాజు నాయుడు, ఎఫ్ఈఎస్ ప్రతినిధి భక్తర్ వలి






అనంతపురం ప్రతినిధి మేజర్ న్యూస్ : అనంతపురం మాసినేని గ్రాండ్ హెూటల్ లో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు,ఎఫ్.ఈ,ఎస్ సంస్థ అధికార ప్రతినిధి వలి అధ్యక్షతన ఏపీ గవర్నమెంట్ ఎఫ్.ఈ.ఎస్ సంస్థ ఆధ్వర్యంలో సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులకు,డిప్యూటీ ఎంపీడీవోలకు పర్యావరణ పరిరక్షణ,జీవన ప్రమాణాలపై రెండు రోజుల చర్చా కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటిరోజు చర్చా కార్యక్రమంలో భాగంగా డిపిఓ నాగరాజు నాయుడు మాట్లాడుతూ.. సహజ వనరుల సంరక్షణ ద్వారానే సుస్థిర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది,రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ పథకాలు పైన ఈ చర్చా వేదికలో చర్చించడం జరుగుతుందని,ఉమ్మడి వనరులు దీర్ఘకాలంలో సుస్థిరంగా రక్షించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని,ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామాభివృద్ధికి పాల్పడాలని పిలుపునిచ్చారు. ఫౌండేషన్ ఫర్ ఏకాలాజికల్ సెక్యూరిటీ (ఎఫ్.ఈ.ఎస్) సంస్థ ప్రతినిధి భక్తర్ వలి మాట్లాడుతూ ఎఫ్.ఈ ఎస్ అనే సంస్థ 2001లో స్థాపించబడింది.స్వచ్ఛంద, లాభా పేక్షలేని సంస్థగా కొనసాగుతుంది,భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ సంబంధించిన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తుంది ఎఫ్.ఈ.ఎస్ సంస్థ ప్రధాన లక్ష్యాలు భూమి, అడవులు,నీటి సంరక్షణ,పాడైపోయిన భూములను పునరుద్ధరించడం,అడవుల పరిరక్షణ,పునరావాసం,పర్యావరణ భద్రత అనేది సుస్థిరం సమానత్వం చూపే అభివృద్ధి యొక్క పునాది,శుభ్ర,పర్యావరణం కోసం,గ్రామీణ ప్రజా సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయడం, జీవవైవిధ్యం, సాంఘిక, ఆర్థిక నాయకత్వం కల్పించే విధంగా ప్రక్రియలను స్థాపించడం,గ్రామీణ ప్రజా సంస్థల,పంచాయతీరాజ్ వంటి ప్రజా పాలన,లౌకిక సంస్థలతో కలిసి పని చేయడం,వివిధ జాతుల వృక్షాలు,జంతువులు వైవిధ్యం కాపాడడం,పంచాయతీలు,గ్రామసభలు వంటి స్థానిక ప్రజాసంస్థలతో కలసి వనరుల నిర్వహణ,గ్రామీణ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం,మహిళలో అట్టడుగు వర్గాల భాగస్వామ్యం పెంచడం,ముఖ్య ఉద్దేశమని, ఇప్పటివరకు ఎఫ్.ఈ.ఎస్ సంస్థ 36 లక్షల ఎకరాలకు పైగా భూమిని పునర్దరించడంలో భాగస్వామ్యం అయ్యింది అని తెలియజేశారు. దీనిలో భాగంగానే ప్రస్తుత గ్రామాల్లో గ్రామాలకు అవసరమయ్యే వనరులు ఏ విధంగా ఉపయోగించాలి, గ్రామాభివృద్ధికి ఎలా పాటుపడాలి,వనరులు ఎలా పెంపొందించుకోవాలి,అనే అంశాల పైన ఇక్కడ చర్చించుకోవడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎఫ్,ఇ,ఎస్ అధికార ప్రతినిధి భక్తర్ వలి తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచులు,డిప్యూటీ ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు,సంస్థ ప్రతినిధులు సదాశివ,స్నేహేష్,ధనశేకరన్ తులసి పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం..

### - ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన్ రావు




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల డిస్పెంసరీ లో బుధవారం జాతీయ సేవ పథకం, ఇండియన్ రెడ్ క్రాస్ రక్తనిధి అనంతపురం జిల్లా శాఖ సంయుక్తంగా స్వచ్ఛంధ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జె. ఎన్. టీ.యూ.ఏ. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈ.బి. దేవి, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అనుపమ జేమ్స్ విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య సుదర్శన రావు మాట్లాడుతూ.. రక్తదానం అనేది ప్రాణ దానంతో సమానం. ప్రతి రోజు ఎక్కడో ఒక చోట ఎవరికొకరికి రక్తం అవసరమవుతుంది. అందుకుగాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం ఇస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ దేవి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు రక్తదానం అనేది సామాజిక బాధ్యతగా గుర్తించుకొని ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని తెలిపారు. అడిషనల్ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పేర్కొన్నారు. అనంతరం ఈ సీ ఈ విభాగం అధిపతి, జాతీయ సేవ పథకం కార్యక్రమ అధికారి ఆచార్య జి. మమత మాట్లాడుతూ.. ఇలాంటి సేవ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సేవాభావం పెంపొందుతుంది అని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వైస్ చైర్మన్ డా.లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ.. రక్త దానం కేవలం ప్రాణాలు కపాడడమే కాకుండా మానవత విలువలు సైతం కాపాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కలశాల విద్యార్థులు, అధ్యాపకులు 71 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి రెడ్ క్రాస్ రక్తనిది వారు అభినందన పత్రం అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సెక్రటరీ మోహన్ కృష్ణ, రక్తానిధి సిబ్బంది జీవన్ కుమార్, మూర్తి బృందం, జాతీయ సేవ పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.

## స్వస్త్‌నారీ సశక్త్ పరివార్ అభియాన్...



కూడేరు మేజర్ న్యూస్:- కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధాన మంత్రి మోడీ గారి జన్మదిన సందర్భంగా స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్... ప్రోగ్రాము ను ప్రారంభించారు . ఈ ప్రోగ్రాము ను ఉద్దేశించి ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణస్వామి మాట్లాడుతూ.. ఆరోగ్యాకరమైన మహిళలు బలమైన కుంటుంబాల కోసం శిభిరాలు సెప్టెంబర్ 17 తేదీ నుండి అక్టోబర్ 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రంలో ముఖ్యంగా 18 సం. పై బడిన స్త్రీలకు నోటి క్యాన్సర్, బ్రేస్ట్ క్యాన్సర్, సర్వీక్స్ క్యాన్సర్ లాంటి వ్యాధులు స్క్రీనింగ్ చేయడం జరుగుతుంది అని క్యాన్సర్ లాంటి లక్షణాలు ఉంటే వారిని స్పెషలిస్ట్ డాక్టర్స్ తో చూపించడం జరుగుతుంది. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ ను గుర్తించి చికిత్స చేసిన క్యాన్సర్ నయమగును అని తెలిపారు. ఈకార్యక్రం అన్నీ గ్రామ సచివాలయము లో నిర్వహించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యస్. ఉషారాణి . జిల్లా యన్ సి డి సి డి ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి . అదే విదంగా యం యల్ హెచ్ పి లు ఏ యన్ యమ్స్ పిహెచ్ సి సిబ్బం ది ఆశా వర్కర్స్ లు పా ల్గొన్నారు.

## యూరియా ఇవ్వకుండా... రాయితీ ఇస్తామనడం రైతులను వంచించడమే

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రైతుల పంటల సాగుకు అవసరమైన యూరియా సరఫరా చేయకుండా...రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్ల సదస్సులో యూరియా వాడకాన్ని తగ్గిస్తే రూ.800 లు రాయితీ ఇస్తామని చెప్పడం రైతులను వంచించడమేనని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం నుండి రూ.500 కోట్లు తీసుకొని రైతులకు యూరియా వాడకాన్ని తగ్గించుకోమని సుద్దులు చెప్పడం దారుణం అన్నారు. వ్యవసాయ అభివృద్ధికి, ఆహార ధాన్యల ఉత్పత్తికి కీలకమైన ఎరువులను .. అవసరమైన మేర సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఎరువులు సరఫరా చేయలేక.. రకరకాల సాకులు చూపుతూ.. రైతులను మభ్య పెట్టడం సరైంది కాదని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## జిల్లాలో టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

### -ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: టమోటా పంట పండించే రైతులకు ... గిట్టుబాటు ధర కల్పన కోసం జిల్లాలోనే టమోటా ఆధారిత పరిషం ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున డిమాండ్ చేశారు. నగర శివారులోని కక్కలపల్లి టమోటా మార్కెట్ ను రైతు సంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఎక్కువ శాతం రైతులు టమోటా పైన ఆధారపడటం, అధికంగా పండించడంతో గిట్టుబాటు ధర లేక.. రైతులు పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పంటను మార్కెట్ తీసుకొస్తే మార్కెట్లో దళారులు అందరూ కలిసి గ్రూపుగా ఏర్పడి ... వారు నిర్ణయించిన రేటును మార్కెట్లో వేలం పాడే విధంగా మాట్లాడుకొని రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. రైతులు పండించిన టమోటా పంటకు ఇక్కడ ఏ విధమైన టమోటాలు కొనే ఫ్యాక్టరీలు గానీ లేవన్నారు. గత కొంతకాలం నుంచి కూడా అనంతపురం జిల్లాలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రకరకాల పద్ధతుల్లో ప్రభుత్వానికిత తెలిపిన... పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వాలు ముందుకు రావడం లేదన్నారు. టమోటా ఇతర రాష్ట్రాలకు అధిక మొత్తంలో ఎగుమతులు అవుతున్నప్పటికీ రైతులకు ఏమాత్రం కూడా గిట్టుబాటు జరగలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని జిల్లాలో జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి రైతు ఆత్మహత్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ జి శ్రీకాంత్ , సిపిఐ అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి నరేష్, రెడ్డప్ప, అక్కులన్న, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించండి..

### ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :

జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( జాప్ ) ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం రాష్ట్ర ప్రెస్ చైర్మన్ అల్లాటి ను ఆయన కలసి వినతిపత్రం అందజేశారు. ఇటీవలి కాలంలో కొత్తగా వందల సంఖ్యలో కొత్తగా జర్నలిజం వృత్తిలోకి ప్రవేశించారని వివరించారు. శిక్షణా తరగతులు నిర్వహించడం వల్ల కొత్తగా జర్నలిజం వృత్తిలోకి వచ్చిన వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే గత రెండు, మూడు దశాబ్దాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న వారికి ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన సాంకేతిక పైన, సోషియల్ మీడియా పైన, డిజిటల్ మీడియా పైన తగినంత పరిజ్ఞానం, అవగాహన లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూడా వివరించారు. శిక్షణా తరగతులు, పునశ్చరణ తరగతులు నిర్వహించడం వల్ల లాభదాయకంగా ఉంటుందనీ పేర్కొన్నారు. అంతే కాకుండా విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూడా చెప్పారు. అలాగే కొత్త జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు తోడు స్వంత ఇల్లు లేని జర్నలిస్టులు ఉన్నారని అలాంటి వారికి ఇళ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు.



# ఆపదలో వైద్యం..ఆపన్న హస్తం

### - ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండ - గాయపడినా.. మరణించినా సాయం

తాడిపత్రి, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల్లో ఏటా వందలాదిమంది మృతి చెందుతుండగా.. వేలాదిమంది క్షతగాత్రులై.. దివ్యాంగులుగా మారి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ఇందులో గుర్తుతెలియని వాహనాలు ఢీకొని అనేకమంది మృతి చెందుతున్నారు. ప్రమాదాల్లో గాయపడి అవిటివారిగా మిగిలిపోయిన వారి ఆలనా పాలన చూసుకునేవారు లేకపోగా.. చివరకు కుటుంబ సభ్యుల ఆదరణ కరువై మానసికంగా కృంగిపోతున్నారు. ఇలాంటివారిని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రెండు పథకాలను తీసుకొచ్చింది. రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందినా.. గాయపడినా ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం అందనుంది. క్షతగాత్రులైన వారికి సాంత్వన కలిగించే విధంగా, మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆలంబనగా నిలిచేలా ఈ పథకాలను రూపొందించారు.

**రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స (క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్):**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందాలంటే ఖర్చుతో కూడుకున్న పని.. పేదలు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి బాధితులను కాపాడుకోలేని పరిస్థితి. దీంతో గాయపడిన ఆ వ్యక్తి అవిటి వాడిగానే మిగిలిపోతున్నాడు. ఇలాంటివారిని ఆదుకోవడానికి ఈ పథకాన్ని తీసుకొచ్చారు. జాతీయ రహదారిపై ప్రమాదం జరిగి క్షతగాత్రులైన వారికి ముందుగా నోటిఫైడ్ ఆస్పత్రుల్లో చికిత్స అందించడానికి నగదు రహిత వైద్య సేవలు అందడానికి ఈ పథకం కింద రూ.1.50 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈ పథకం కింద వైద్య సేవలు పొందడానికి ఎలాంటి దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదు. ఆస్పత్రిలో చేర్చిన వెంటనే చికిత్సలు అందించవచ్చు. అయితే బాధితుడికి సంబంధించిన కొన్ని ఆధారాలు ఉండాలి.

**హిట్ అండ్ రన్:**

గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించిన వారి కోసం 'హిట్ అండ్ రన్'పథకాన్ని తీసుకొచ్చింది. రోడ్డుపై నడిచి వెళుతున్న సమయంలో లేదా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలోనో గుర్తుతెలియని వాహనం ఢీకొని మరణిస్తే మృతుని కుటుంబానికి రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడినట్లయితే రూ.50 వేలు ప్రభుత్వం మంజూరు చేస్తోంది. రెండు నెలల క్రితం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఈ పథకాలను పటిష్టంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి అధికారులకు సూచించారు.



**పథకాల అమలుకు జిల్లా స్థాయి కమిటీ**

హిట్ అండ్ రన్ పథకాన్ని అమలు చేయడానికి జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. చైర్ పర్సన్ గా క్లెయిమ్స్ సెటిల్మెంట్ కమిషనర్ ను నియమించగా, మరో ఆరుగురు సభ్యులు ఇందులో ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వంచే నియమించిన క్లెయిమ్స్ విచారణ అధికారి, జిల్లా ఎస్పీ లేదా అదనపు ఎస్పీ, జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్, రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అధికారి (ఆర్టీఓ), చైర్ పర్సన్ ద్వారా నియమించబడ్డ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, సాధారణ బీమా కౌన్సిలర్ చే నియమించబడ్డ అధికారి సభ్యులుగా ఉంటారు. ఎవరైతే రోడ్డు ప్రమాదంలో మరణిస్తారో లేదా గాయపడి ఉంటారో వారి కుటుంబ సభ్యుల ఆధారాలతో సహా దరఖాస్తు చేసుకుంటారో వారికి జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి మరణించిన వారికి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు మంజూరు చేస్తుంది.

**ఏటా 500 మందికి పైగా మృత్యువాత**

జిల్లాలో ఏటా 500 మంది దాకా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారు. క్షతగాత్రుల సంఖ్య ఇందుకు నాలుగు రెట్లు అధికంగా ఉంటోంది. పోలీసు, రవాణా శాఖ అధికారులు ప్రమాదాల రేటును తగ్గించడానికి అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా.. అవి తగ్గుముఖం పట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఈ రెండు పథకాలు తీసుకురావడం వల్ల క్షతగాత్రులకు, మృతుల కుటుంబాలకు ఎంతో సాంత్వన కలిగే అవకాశం ఉంది.

**పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు చేయనున్న క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్, హిట్ అండ్ రన్ పథకాలను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని తాడిపత్రి మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం 'సూర్య దినపత్రిక' ప్రతినిధి తో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య చికిత్స చేయించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.

# నూతన ఆవిష్కరణలు, ఆలోచనలను పెంపొందించుకోవడానికి స్టార్టప్ చాలెంజ్ దోహదం

### - జేఎన్టీయూ ఉపకులపతి సుదర్శన్ రావు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, ఆలోచనలను పెంపొందించుకోవడానికి ఐఐసీ స్టార్ట్ అప్ చాలెంజ్ ఎంతో దోహదం చేస్తుందని జేఎన్టీయూ ఉపకులపతి హెచ్.ఎస్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. నగరంలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం ఐఐసీ స్టార్ట్ అప్ చాలెంజ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ చెన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహించినట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే. అరుణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు , గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా ఉపకులపతి మాట్లాడుతూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ అని, స్టార్టప్ కంపెనీలకు, ముఖ్యంగా ఐటీ, ఉత్పత్తి రంగాలలో వారికి మద్దతు ఇవ్వడం ద్వారా ఆవిష్కరణలకు ఊతమిస్తుందన్నారు. ఐఐసీ స్టార్టప్ ఛాలెంజ్ అనేది విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించడానికి భారతదేశ సంస్థ ఇన్నోవేషన్ కౌన్సిల్ ( ఐఐసి) నిర్వహించే ఇన్నోవేషన్ పోటీలు కార్యకలాపాలను సూచిస్తుందన్నారు. దేశానికి రతన్ టాటా ఇన్నోవేషన్ సేవలు కొనసాగించాలని జేఎన్టీయూఏ కళాశాలలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.డాక్టర్ ఎ.పి. జే, అబ్దుల్ కలం ఆలోచనలు రావాలని , థామస్ అల్వ ఎడిషన్ కృషి చేసే విజయం సాధించారో, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ ప్రోగ్రాం లో మొదట రెండవ బహుమతులు వచ్చిన వారికి అభినందించి, మున్ముందు బాగా అభివృద్ధి దిశగా పోవాలని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ యువతలో ఉన్న సృజనాత్మకతకు, కొత్త ఆలోచనలకు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడం ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సమస్యల గుర్తింపు, ఆలోచన , సంస్థ నిర్మాణంతో సహా నిర్మాణాత్మక ప్రక్రియ ద్వారా, ఐఐసీ అనుబంధ సంస్థలు ఆశాజనకమైన ఆవిష్కరణలు, నమూనాలను మార్గదర్శకత్వమును, బూట్‌క్యాంప్‌లను, నిధుల గుర్తించి వారికి మద్దతును అందిస్తాయని, ఆచరణీయమైన స్టార్టప్‌లుగా అభివృద్ధి చెందడానికి సహాయపడతాయ పడుతాయని తెలిపారు. విద్యార్థులలో ఇన్నోవేషన్, స్టాటప్ ల ఆలోచలనతో అంభాని స్థాయికి కుడా వెళ్ళే అవకాశాలలు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆరన్ సైంటిఫిక్స్ మదనపల్లి, ఈవ ఐపి, ఐటీ సేల్యుషన్ హైదరాబాద్, వోల్ఫ్ ఫాతోం ఐపి సేల్యుషన్ గుంటూరు వారు స్పాన్సర్ చేయనున్నట్లు కోఆర్డినేటర్ డాక్టర్ కే. అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర , యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, భోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## 22న కలెక్టరేట్ ఎదుట వికలాంగుల ఆధ్వర్యంలో నిరసన

### - ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ అందించాలని డిమాండ్

### - వికలాంగులు ఆర్డిటి అభిమానులు

### పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు



అనంతపురం, మేజర్ న్యూస్, : ఈనెల 22వ తారీఖున అంటే సోమవారం రోజున ఏపీ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో, మొత్తం దివ్యాంగులు మనకు సంబంధించిన దివ్యాంగులకు తోనే ఆర్డిటికీ సంబంధించిన ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ కోసం ధర్నా కార్యక్రమం అనంతపురం కలెక్టర్ ఆఫీస్ దగ్గర చేపడుతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్డిటి తరఫున లబ్ధి పొందిన ప్రతి ఒక్క దివ్యాంగులు 22వ తారీఖున అనంతపురం కలెక్టరేట్ దగ్గరికి ఉదయం 9 గంటల లోపలకు వచ్చి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## రాణినగర్‌లో ఘనంగా పోషణ మాసోత్సవాలు



అనంతపురం, మేజర్ న్యూస్ : పోషణ మాస ఉత్సవాలు రాణి నగర్ 2 అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఉదయం జరపడమైనది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ అనురాధ ఉరవకొండ సిడిపిఓ శ్రీదేవి థర్డ్ సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి వీరి ఆధ్వర్యంలో గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు బిడ్డతో ఎలా ఆడుకోవాలా అనే విషయం తల్లి గర్భంలోనే అనే విషయాలు చాలా క్షుణ్ణంగా తెలపడం అయినది. అదేవిధంగా తల్లులతో బాలామృతం వంటలు డెమో చేసి చూపించడమైనది. అంగన్వాడీ టీచర్లు రమాదేవి, లక్ష్మీనరసమ్మ,ఆరిఫా, పార్వతి,జయలక్ష్మి పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌ను సన్మానించిన హమాలీ సంఘం నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కదిరి నియోజకవర్గ నాయకులు బంగారు కృష్ణమూర్తి కి ప్రభుత్వం రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు కృతజ్ఞత భావంతో నల్లమాడ హమాలీ యూనియన్ వాల్మీకి సంఘం నాయకులు ఆధ్వర్యంలో బుధవారం కదిరి లో బంగారు కృష్ణమూర్తి నివాసంలో కలిసి పూలమాలలు వేసి దుశ్శాలువలతో సన్మానించిన ట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది, ప్రజా సేవ చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బత్యాల రమేష్, చిన్న నరసింహులు, శంకర, చంద్ర,మనోజ్, ప్రసాద్, నరసింహులు, అంజి, కేశప్ప, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్: ప్రపంచం మెచ్చిన, దేశం నచ్చిన, అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 జన్మదిన పురస్కరించుకుని దేశమంతా వేడుకలు నిర్వహించుకుంటున్న సందర్భంలో కదిరి లో భారతీయ జనతా పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 20 మంది యువకులు రక్తదానం చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలోని రోగులందరికీ బ్రెడ్లు, పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర బిజెపి నాయకులు ఉత్తమ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సుదర్శన్, బిజెపి సీనియర్ నాయకులు డిఎల్ ఆంజనేయులు, శరత్ కుమార్ రెడ్డి, మైనుద్దీన్, మేకల నాగార్జున, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, ఆదినారాయణ, చరణ్ కుమార్, బాబు రెడ్డి, చరణ్ నాయక్, ఆనంద్ ,ఉమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వండి

### - ఎంపీకి వినతి పత్రం అందించిన పరిశుద్ధ కార్మికులు



అనంతపురం, మేజర్ న్యూస్ : సర్వజన హాస్పిటల్ లో పారిశుద్ధ్య కార్మికుల మూడు నెలల బకాయి వేతనాల పైన లిఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్ సిస్టర్ హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న సిఫర్స్ కార్మికుల మూడు నెలల బకాయి వేతనాల కోసం సర్వజన హాస్పిటల్ ముందర కార్మికులు భిక్షాటన చేయడం జరిగినది భిక్షాటనకు సంబంధించి సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటనారాయణ ముత్తుజ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు వారు మాట్లాడుతూ సర్వజన హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో కార్మికులు అన్యాయానికి గురవుతున్నారని మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోగా సంవత్సరాల తరబడి ఈపీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయకుండా ఈపీఎఫ్ ఈఎస్ఐ డబ్బుని దళారీల దోచేస్తున్నారని 300 మంది పైగా గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్ స్పెషాల హాస్పిటల్ లో విధులు నిర్వహించే చోట కేవలం అరాకొర కార్మికులతోనే ఎట్టిచాయకులు చేయించి వారి పేరు మీద వస్తున్న డబ్బును దోచేస్తున్నారని కార్మికుల సమస్యల పైన జిల్లా కలెక్టర్ గాని సూపరిన్టెంట్లు గానీ జోక్యం చేసుకోవడం చాలా బాధాకరమని కనీసం కార్మికులకు పనిముట్లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఏజెన్సీ వారు ఉన్నతాధికారులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదంటూ ఇప్పటికైనా కార్మిక సమస్యలు పరిష్కరించకుండా ఇవ్వకపోతే రేపటి నుంచి దసలవారు ఆందోళన పోరాటాలు చేపడుతూ సోమవారం నాడు కలెక్టర్ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన పోరాటలు చేపడతామని కేంద్ర పార్లమెంట్ సభ్యుడు జిల్లా ఎంపీ అయినటువంటి అంబికా లక్ష్మీనారాయణ కి వినతిపత్రం అందజేయడం జరిగినది , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సూపరిన్టెంట్ ని పిలిపించి కార్మికులకు తక్షణమే బకాయి ఉన్న వేతనాలతో పాటు వారికి సంబంధించిన ఈపీఎఫ్ ఈఎస్ఐ వెంటనే పరిశీలన చేయాలని కార్మికుల పట్ల ఎంతటి వారైనా అన్యాయానికి పాల్పడితే కచ్చితంగా వారి మీద కేసు కడతామని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మధ్యలో దళారీ వ్యవస్థ లేకుండా కార్మికుల అకౌంట్ లోకి వేతనాలు పడేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని కార్మికుల సంఖ్య పెంచుతూ సర్వజన హాస్పిటల్లోనే మహిళలకు ప్రత్యేక ఒక హాస్పటల్ నిర్మాణం చేస్తున్నామని ఇతర కార్మికుల సమస్యల పైన జాయిన్ మీటింగ్ చేసి చర్చించి కార్మిక సమస్యలు దిశగా అడుగులు వేస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు రామ్ రెడ్డి గారు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నల్లమ్మ, నాగలక్ష్మి, ఓబులమ్మ, ఉమామహేశ్వరి, జుబేదా, రేఖ, కార్మికులందరూ పాల్గొనడం జరిగినది

## సేవ్ ఆర్డీటి ఉద్యమ పొలికేకకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సేవ్ ఆర్డీటి..ఎఫ్‌సీఆర్ రెన్యువల్ పేరుతో ఈనెల 15న జిల్లా కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలికేక మహాప్రదర్శనకు తరలివచ్చిన ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఒక్కరికి కమిటి నాయకులు కృతజ్ఞలు తెలిపారు. మహాప్రదర్శన విజయవంతంపై బుధవారం నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో పొలికేక కమిటి నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొలికేక నాయకులు బిసిఆర్ దాస్ ,హరి, అక్కులప్ప, యల్లన్న మాట్లాడుతూ అనంత పేద ప్రజల ఆశాజ్యోతి అయిన ఆర్డీటిని కాపాడుకోవాలనే ఏకైక సంకల్పంతో... రాజకీయాలకు అతీతంగా వేలాది సంఖ్యలో ఆర్డీటి ద్వారా సేవలు పొందిన గ్రామీణ ప్రాంతాల నుంచి వారు తరలిరవడంతో ప్రదర్శన ఎంతో విజయవంతమైందని తెలిపారు. ఈ సమావేశంలో అఖిల పక్ష కమిటి నాయకులు దాశగానికుళ్లాయప్ప, బుడుగజంగాల అంజి ,మాల , ఎరుకల ఉమా, ఆది ,సూరి, శివా శీన, నరేష్, రామాంజి, రామకృష్ణ, నర్సింహులు, అంజి నాయక్, శంకర్ నాయక్, కాంగ్రెస్‌రాము, ఎర్రిస్వామి, పాల్గొన్నారు.

## 24న దళిత రణభేరి



కదిరి, మేజర్ న్యూస్: ఈనెల 24న విజయవాడలోని గాంధీ నగర్ ధర్నా చౌక్ వద్ద దళిత రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అంపావతిని గోవిందు తెలిపారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రణభేరి కి సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించిన. రాష్ట్రం లోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల పై జరుగుతున్న దాడులు ,అన్యాయాలపై ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బహుజనలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు హరి ప్రసాద్, నూర్ మహమ్మద్, పివి రమణ, నారాయణస్వామి, రమణ, నారాయణ స్వామి, నిజాం, అస్సన్ భాష, సుభహాన్,అల్లా ప్రకాష్, లక్ష్మన్న, శంకర, శివశంకర్, జయపాల్ నాయుడు, ఆదినారాయణ, రాజు, రామచంద్ర,పట్నం గంగన్న, పెద్దన్న, వెంకటేష్, దేసే నాయక్, వెంకటరమణ, వెంకటసుబ్బయ్య, సోనీ, గంగాధర్, గురుమూర్తి ,రామన్న, చంద్ర పట్నం, చంద్రా యుడు,, రెడ్డి బాషా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన జీవనశైలి

### - కదిరి సిడిపిఓ రాధిక

కదిరి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు పోషకాహారం తీసుకోవడం వల్ల తమ జీవనశైలి ఆరోగ్యవంతంగా కొనసాగించవచ్చని కదిరి సిడిపిఓ రాధిక పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో 8వ రాష్ట్రయ పోషణ మహోత్సవం కార్యక్రమాలు ఈనెల 17 నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా ఈ నెల రోజులలో ప్రధానంగా ఐదు ముఖ్య అంశాల ఆధారంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్షాగాహార లోపాన్ని ఎదుర్కోవడానికి సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. స్థూలకాయ నియంత్రణ కొరకు, చక్కెర మరియు నూనె వినియోగం తగ్గించుట కొరకు, బాల్య, సంరక్షణ విద్య, పోషణ, శిశువు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు మెరుగు కోసం, మొదటి 1000 రోజుల ,సంరక్షణ తల్లిపాల ప్రాముఖ్యత , స్థానికత మద్దతు, గ్రామీణ శక్తి మార్గం, పోషణకు బలమైన పునాది, స్థానిక పోషకాహార పదార్థాల ప్రోత్సాహం, బొమ్మలు, స్థానిక కళలు, పోషణ వాటిక, స్థానిక రైతులు పోషక విలువలు రాగి ముద్ద, జొన్న రొట్టె, మొలకలు వంటిపై అవగాహన కల్పించాలన్న తెలిపారు. ప్రతి కార్యకర్త సెంటర్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని వివరించారు. అలాగే పోషణ ట్రాక్ విభాగం, రియల్ టైం మానిటరింగ్, డిజిటల్ నమోదు డ్రైవ్ , ఏ బి హెచ్ ఎస్ ఐ డి, ఏపీ ఏ ఏ ఆర్ ఐ డి నమోదు, సమాజంలో డిజిటల్ మాధ్యమాల అవగాహన అనుసంధానం ఫ్రంట్ లైన్ వర్కర్లకు డిజిటల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకావిష్కరణ



**పామిడి, మేజర్ న్యూస్ :** ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 2016న వికలాంగుల హక్కుల చట్టం తెలుగు అనువాదం పుస్తకాన్ని బుధవారం పామిడి మండలం పోలీస్ స్టేషన్లో సిఐ యుగంధర్ చేత, ఆ తర్వాత తహసిల్దార్ షర్మిల చేత పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకం ఆవిష్కరించడం యొక్క ముఖ్య ఉద్దేశం వికలాంగుల పట్ల చాలాచోట్ల అనేక దాడులు, దౌర్జన్యాలు మహిళా వికలాంగుల పట్ల అత్యాచారాలు వంటివి ఎక్కువ జరుగుతూ ఉండడం పట్ల వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం వెంటనే ఎఫ్ఐఆర్ కట్టి కేసు నమోదు చేసే విధంగా చట్టంలో రూపొందించబడిందని, ఈ విషయమై సీఐ యుగంధర్ తో మాట్లాడి వికలాంగులకు ఎటువంటి అన్యాయం జరిగిన సానుకూలంగా స్పందించాలని అసోసియేషన్ తరపున కోరడం జరిగిందన్నారు. స్పందించిన సిఐ మీరు ఎప్పుడన్నా ఫోన్ చేయండి మీకు అందుబాటులో ఉండి మీకు న్యాయ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండల మెజిస్ట్రేట్ తహసిల్దార్ షర్మిల దివ్యాంగులకు అండగా తోడ్పాటుగా ఎల్లకాలం సహకారం అందిస్తామని అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాకె ఆంజనేయులు, మహిళ అధ్యక్షురాలు వడ్డే లక్ష్మి దేవి, మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి, మైనార్టీ నాయకుడు రసూల్, వికలాంగుల సహాయకుడు సుధాకర్ తో పాటు పామిడి మండల వికలాంగుల అధ్యక్షుడు కేశవాచారి, ఉపాధ్యక్షుడు సర్వేశ్ కమిటీ సభ్యులు శివన్న, ఆకుశి రీష, నరసింహులు, ప్రకాష్, నాగభూషణ తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదానం



**పామిడి, మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలో గల పంచముఖ ఆంజనేయస్వామి గుడి దగ్గర భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, పి కొత్తపల్లి సహకార బ్యాంకు చైర్మన్ బొల్లు శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జింకల సంజీవ్ కుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మ మోహన్ కృష్ణ, బిజెపి మండల కన్వీనర్ అంజి నాయక్, ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్న గారి కుమార్, యువ మోర్చా రాజశేఖర్ గౌడ్, కరూర్ శివశంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చీమల రాము, బిజెపి నాయకులు మనోజ్ కుమార్, పూజారి లక్ష్మీదేవి, పవన్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, బోయ సంజీవ, హరికృష్ణ పాల్గొనడం జరిగినది.

## విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటాం

**నూతన కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థలం మంజూరు చేస్తాం**

**విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన విశ్వబ్రాహ్మణులు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని కాళికాంబ ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబుకు విశ్వ బ్రాహ్మణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటానని, కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం, అమ్మవారి విగ్రహం ఏర్పాటుకు స్థలం మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు విశ్వబ్రాహ్మణులకు హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, విశ్వబ్రాహ్మణ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి భారీగా టీడీపీలో చేరికలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని రజాపురం గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి భర్త కేశవులు తో 50 కుటుంబాలు బుధవారం వైసిపి నుండి టిడిపి లోకి చేరారు. అలూరు పట్టణంలో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వగృహం నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆద్వర్యంలో వైసిపి పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, కేశవులు, మల్లికార్జున, రంగస్వామి, నాగరాజు, అంజి, ఈశ్వరయ్య, వెంకటేష్, పార్వతి శిరిష, రామానాయుడు, రాము, కృష్ణంరాజు, సుంకన్న, హనుమంతు, శంకరయ్య, శీనా, శివ చంద్ర, జ్ఞాన ప్రకాష్, నవీన్ తో పాటు కొందరు వైసిపి నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపిలో చేరిన వారికి ఎమ్మెల్యే టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పరిపాలన నచ్చి టిడిపిలో చేరునట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో నేలకొన్న సమస్యలు తమకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తేలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, శ్రీపురం సర్పంచ్ లింగమయ్యతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వస్తి నారి స శక్తి పరివార్ కార్యక్రమం నిర్వహించిన వైద్యాధికారులు డా రాజేష్ కుమార్

**ప్రజల ఆరోగ్యం కాపాడడమే మా ముఖ్య ఉద్దేశం - డాక్టర్ రాజేష్ కుమార్**





**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బైరసముద్రం గ్రామంలో బుధవారం స్వస్తి నాని స శక్తి పరిహార అభియాన్ ప్రోగ్రాం వైద్యులు రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్యాధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం ఆరోగ్య పట్ల అవగాహన కల్పిస్తూ, గవర్నమెంట్ ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి ప్రజల ఆరోగ్యం మెరుగుపడడం కోసం పౌష్టిక ఆహారం తదితర ఏర్పాట్లను ప్రజల కోసం అందజేస్తుందని డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామాలలో నివాసం ఉండే చోట ప్రజలు పరిశుభ్రతను పాటించి, పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడ వచ్చు అని వైద్యులు తెలిపారు. మహిళలకు, సీజనల్ వ్యాధుల వల్ల వచ్చే జబ్బులు పైన గ్రామాలలో ఉండే ప్రజలకు డాక్టర్ రాజేష్ కుమార్ అవగాహన కల్పిస్తూ, ప్రజలందరూ అప్రమత్తంగా ఆరోగ్యపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సీజన్ లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

**సస్యరక్షణ మరియు చీడపీడల నివారణల పై శిక్షణ**





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం రైతు సేవ కేంద్రం నందు ఉద్యాన పంటల లో సీజనల్ వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సస్యరక్షణ మరియు చీడపీడల నివారణలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా యుగంధర్ ( ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం) మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యాన పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం ఉద్యాన అధికారి కృష్ణ తేజ ఉద్యాన శాఖ మాట్లాడుతూ 2025 - 26 ఆర్థిక సంవత్సరం సంబంధించి పథకాలైన ఎమ్ఐ డి హెచ్ లో - కొత్త తోటల విస్తరణ కింద నేరేడు, మామిడి, అరటి ( ఎస్సీ/ఎస్టీ), ఫార్మపాండ్స్, సోలార్ కోల్డ్ రూమ్స్, కోల్డ్ స్టోరేజస్,ఆర్ కే వైలో శాశ్వత పందిర్లు ( ద్రాక్ష, కాకర, బీర ), ట్రెల్లీస్ / స్టేకింగ్, ప్లాస్టిక్ క్రేట్స్ టమాటో (100) మామిడి (250) ఒక హెక్టారుకి బాక్సులు కొని బిల్ ఇచ్చినట్లుయితే వారికీ 40-50% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ లకు మొదటి ప్రాధాన్యత వుంటుందని చెప్పడం జరిగింది. మరియు అరటిలో "ఫ్రూప్టకేర్" ఆక్టివిటీ గురించి కూడా రైతులకు వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఉద్యాన పంటలను పరిశీలించారు. అలాగే రైతులకు ఉన్న సందేహాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పైన తెలిపిన ఉధ్యాన పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై యుగంధర్, ఉద్యాన శాస్త్రవేత్త ( కృషి విజ్ఞాన కేంద్రం), కృష్ణ తేజ, ఉధ్యాన అధికారి, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రామసాగరం, గంగవరం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి కమిషన్ వెంటనే వేసి ఐఆర్ ప్రకటించాలి - పిఆర్టియు డిమాండ్



**యాడికి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన అనేక ఆర్థిక బకాయిలు చాలా కాలం నుంచి వాయిదా వేస్తూ వస్తుందని, ఉద్యోగులకు పి ఆర్ సి ఇవ్వడానికి కమిషన్ ఏర్పాటు చేయకుండా చాలా కాలంగా కొనసాగిస్తున్నదని, కరువు భత్యం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని బుధవారం ఓ ప్రకటనలో పిఆర్టియు సంఘం సభ్యులు తెలిపారు. పి ఆర్ సి ఇచ్చే వరకు ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటీరియర్ రిలీఫ్ ఇవ్వడము అనవాయితీ. కానీ ఇంతవరకు ఐ ఆర్ కూడ ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన ఆర్థిక బకాయిలు వెంటనే ఇవ్వాలని పి ఆర్ టి యు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎల్ వి కేశవనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర, రఘురామయ్య, నాయకులు షేక్షావలి, రామాంజనేయులు, హనుమంత నాయుడు, ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని జన్మదిన వేడుకలు



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి జన్మదిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకురాలు పోతుల సునీత ఎం.ఎల్.సి.,పోతుల సురేష్ ఆదేశాలు మేరకు పోతుల యువసేన ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేసి అనంతరం కేక్ కటింగ్ లో పాల్గొన జనసేన పార్టీ నాయకులు పాలగిరి చరణ్ తేజ్,బీజేపి నాయకులు పోతుల మనోజ్,స్యుర్య దంపతులు,అశోక్ మరియు బీజేపి నాయకులు,తెలుగుదేశం నాయకులు వారి అనుచరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడు ప్రకాష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు ప్రకాష్ పుట్టినరోజు, పెళ్లిరోజు కావడంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులతో కలసి తన కార్యాలయంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దేవినేని ధర్మతేజ, గోపి రూరల్ కన్వీనర్ గోళ్ళ వెంకటేష్, టిడిపి నాయకులు పవన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ మ్యాన్ హెూల్ మరమ్మతులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని 27వ వార్డు ఆస్పత్రి పాలెంలో కౌన్సిలర్ రేష్మ పర్వీన్ బుధవారం పర్యటించారు. పట్టణంలోని మోర్ మాల్ పక్కనున్న కాలనీలో పాడైపోయిన మ్యాన్ హెూల్ మరమ్మతులు చేయించారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.




## పొలం పిలుస్తోంది కార్యక్రమం

గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండలం కేంద్రం లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ లో అమలు అవుతున్న పథకాల గురించి రైతులకు తెలియజేశారు. సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు ఆఖరి తేదీ 30-09-2025 వ తేదీ అని రైతులు గమనించి త్వరగా రైతు సేవా కేంద్రం సిబ్బంది తో పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు, అదేవిధంగా యూరియా పంటలకు తగిన మోతాదులో వాడాలని, నానో యూరియా వాడటం పంటలకు మంచిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్,ఏ ఈ ఓ హరి, పి హెచ్ ఎ నాగలత , రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడి జన్మదిన వేడుకలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: దేశ ప్రధాని నరేంద్రమోడి 75వ జన్మదిన వేడుకలను భా.జ.పా నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. శాంతినగర్ లోని పార్టీ కార్యాలయం నుండి వినాయక సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కూడలిలో మోడి చిత్రపటానికి పాలాభిషేకం గావించి మోడి నాయకత్వం దేశానికి అవసరం అంటూ నినదించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ హీరోజి రావు, కో కన్వీనర్ శివశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింకా వసుంధర, సీనియర్ నాయకులు వడ్డే అంబాజి రావు, కణేకల్లు మండల పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి, నాగరాజు, అడ్వొకేట్ తిప్పారెడ్డి, శివశరణ, గుమ్మగట్ట నాయకులు హరిప్రసాద్ తిమ్మప్ప, ఆర్ఎస్ఎస్ నాగరాజు, ముదిగల్ శంకర్, కాంబ్లి శంకర్, వన్నూరప్ప, రామచంద్ర, ఓబీసీ నాయకులు శివానంద, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివార్



తాడిపత్రి, మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్యం మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వస్థ నారి స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పట్టణంలోని 21వ వార్డు టైలర్స్ కాలనీలో బుధవారం నిర్వహించారు. మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి డాక్టర్ అశ్విని ఆధ్వర్యంలో బీపీ, షుగర్, వివిధ రకాల కేన్సర్ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం మహిళలకు వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ టి హుస్సేన్ భాష, ఎం.పుల్లయ్య ఆర్గనైజర్ సిఓ ఎస్బి షెక్షావలి హెల్త్ అసిస్టెంట్ సునీల్ టీవీ సూపర్వైజర్ సౌందర్య టీవీ హెచ్ వి స్టాఫ్, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,సిడిపిఓ సాజిదా బేగం, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రగ్బీ గేమ్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన మానస



శింగనమల,మేజర్ న్యూస్ : స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డిటి స్టేడియంలో నిర్వహించిన రగ్బీ గేమ్ పోటీలలో సోదనపల్లి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి మానస యూ-14 విభాగాల్లో పోటీలలో మానస ప్రతిభ కనపరిచి అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలలో అనంతపురం జిల్లా తరుపున మానస ఆడుతారని తెలిపారు. విద్యార్థి మానస ఎంపికపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరాజుద్దీన్ , బయపరెడ్డి, సిబ్బంది, తోటి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్

తాడిపత్రి, మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్యపై భద్రత పిల్లల ఆరోగ్యము పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ స్వస్థ నారి స శక్త్ పరివార్ అభియాన్ నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం దిగువపల్లె సచివాలయంలో కార్యక్రమము నిర్వహించారు. ముఖ్యముగా ఆడ బిడ్డల ఆరోగ్యము, రక్తహీనత తల్లి శిశువు సంరక్షణ,పోషక ఆహారము క్వాలిటీ ఫుడ్, గర్భిణీ స్త్రీలు, బాలింతలపై పోషణ అవగాహన ఆరోగ్య అవగాహన ,పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించడం. మానసిక ఆరోగ్యము కాన్సిలి %శీ%గ్ తెలియచేయడం మరియు రక్తహీనత హిమోగ్లోబిన్ పరీక్ష , బరువు హెల్త్ ఎడ్యుకేషన్ తెలియచేయడం మరి ముఖ్యంగా 10నుండి 19 వయస్సు గల అమ్మాయిలకు హిమోగ్లోబిన్ టెస్ట్ రక్త పరీక్షలు టెస్ట్ చేయడము, క్షయవ్యాధి టెస్ట్, సికిల్ సెల్ టెస్ట్ పరీక్షలు చేయడము జరిగింది. అలాగే పరిసరాల పరిశుభ్రత జీవన శైలి వ్యాధుల నివారణ



చర్యలు తెలియచేసినము హెల్త్ క్యాంప్ నందు రక్తపరీక్షలు టెస్ట్ చేసినాము 189, చిన్న వ్యాధుల చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో డా.సుమన్ కుమార్, వి. కృష్ణ మోహన్ , హెల్త్ సూపెర్వైర్, ,నగరత్నాలు, పీహెచ్ఎన్ , శాంతమ్మ, సూపెర్వైర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందనేషన్ వన్ కార్డ్ లో భాగంగా బుధవారం మండలంలోని మురడి పంచాయతీలో తాసిల్దార్ శ్రీనివాసులు, తెదేపా నాయకుడు క్లస్టర్ ఇంచార్జ్ ఎంపిటిసి సభ్యుడు తలారి గంగాధర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేపట్టారు.. ఈ కార్యక్రమంలో డీలర్ చన్న వీర, సర్పంచ్ గంగప్ప, వీఆర్వో రఘునాథ్, తలారి రామంజి, పరమేష్, తమ్మేపల్లి గోపాల్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఆస్తుల పరిరక్షణపై అవగాహన




కూడేరు మేజర్ న్యూస్ :- అనంతపురం జిల్లాలో బుధవారం పంచాయతీ ఆస్తుల పరిరక్షణపై సర్పంచులకు రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్ సీఈవో ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామపంచాయతీ ఆస్తుల పరిరక్షణపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రాధాకృష్ణ,కూ డేరు మండలం నుంచి కమ్మూరు సర్పంచ్ చిన్న రంగారెడ్డి నారాయణపురం సర్పంచ్ హనుమంత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి హరినాథ్, పాల్గొన్నారు.